సాక్షి 24|7

గుంటూరు

శనివారం 19-8-2017



■ శ్రావణ శోభ... 20లో



గుంటూరులో మొండి గోడల దశ దాటని ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకంలోని ఇళ్లు

అనుగ్రహమేదీ ?

- నత్తనడకన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకం
- పథకం లబ్ధిదారులకు ఇచ్చే మొత్తం రూ.2 లక్షలు
- ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.1.52 లక్షలు
- రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 48 వేలు
- పూర్తిగా తామే నిర్మిస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్న టీడీపీ నేతలు

2లో



14,578	1000 లోపు	10,959
2016-17 మంజూరు చేసిన ఇళ్లు	నిర్మించినవి	2017-18కి ప్రతిపాదిత గృహాలు



సెల్లార్ పగులగొడుతున్న సిబ్బంది

కూల్చివేతలోనూ నాన్చుడే..

2లో



దళిత ద్రోహి ఆదిని అరెస్ట్ చేయాలి

13లో

అనుగృహమేదీ ?

సాక్షి, అమరావతి బ్యూరో: తెలుగుదేశం పార్టీ అధికారంలోకొచ్చాక ఏ ఒక్క పథకమూ సక్రమంగా అమలైన దాఖలాలు లేవు. మూడేళ్ల కాలంలో ఎక్కడా ఒక్క ఇల్లు నిర్మించిన ఆనవాళ్లు కనిపించవు. రాష్ట్ర పథకాలన్నింటినీ తెలుగు తమ్ముళ్లు కైంకర్యం చేస్తుంటే..ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా తమ ఖాతాలో వేసుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. ఇప్పటికే లబ్ధిదారులకు వద్ద టీడీపీ నేతలు తమ ప్రభుత్వమే ఇల్లు నిర్మిస్తున్నారంటూ ప్రచారం ప్రారంభించారు. అయితే ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించే ఈ గృహాలు బాలారిష్టాలు దాటడం లేదు. జన్మభూమి కమిటీల పెత్తనంతో కొన్ని రోజులపాటు పథకం కునారిల్లింది. 2016–17 సంవత్సరంలో ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపట్టింది. ఈ సర్వే ద్వారా జిల్లాలో 96 వేల మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అవసరమని తేల్చారు. కేంద్ర ప్రభుత్వం ఈ సర్వేలో ఉండే లబ్ధిదారులకే ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పింది. దీంతో ప్రభుత్వం విధిలేని పరిస్థితుల్లో 2016–17కు 14,578 మందికి గృహాలు మంజూరు చేసింది. సామాజిక ఆర్థిక సర్వేలో గుర్తించిన లబ్ధిదారులు 96 వేల మందికి సంబంధించిన జాబితాను మళ్లీ వడపోసింది. ఇందులో 55 వేల మంది మాత్రమే అర్హులని గుర్తించింది. ఈ జాబితాలో ఇళ్లు కట్టుకొన్నవారు, చనిపోయిన వారు, వలసవెళ్లిన వారిని తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు. 2016–17లో 14,578 ఇళ్లు మంజూరు చేశారు. అయితే ఇందులో కనీసం వెయ్యి గృహాలను కూడా ప్రభుత్వం నిర్మించలేకపోయింది. ఈ ఏడాది సామాజిక ఆర్థిక సర్వే ద్వారా రూపొందించిన జాబితా నుంచి 2018–19కు 10,959 ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది.

కొత్త ఎత్తుగడ....

సోషియో ఎకనామిక్ కాస్ట్ సెన్సస్ సర్వే (ఎస్‌సీసీఎస్)లో గుర్తించిన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి ముందుకు రావటం లేదనే వంకతో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా స్మార్ట్ పల్స్ సర్వేలో గుర్తించి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఎన్టీఆర్ రూరల్ గ్రామీణ పథకం కింద ఇళ్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. ఈ సర్వే ప్రకారం జిల్లాలో 3,20,855 మంది పేదలకు ఇళ్లు లేవని తేల్చింది. ఈ జాబితాను గృహ నిర్మాణ శాఖ అధికారులు పరిశీలింగా , ఇందులో 20 వేల మంది అనర్హులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. సోషియో ఎకనామిక్ సర్వే ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తే..తమ పెత్తనం ఉండదని, స్మార్ట్ పల్స్ సర్వేలోని వారికి ఇస్తే ప్రభుత్వానికి మైలేజ్ వస్తుందని అధికార పార్టీ పెద్దలు తంటాలు పడుతున్నారు. ఈ పథకం కింద ఒక్కో గృహానికి రూ. 2 లక్షలు మంజూరు చేయనున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.52 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ. 48 వేలు ఇవ్వనుంది. అయితే గతేడాది మంజూరు చేసిన గృహాల్లో కనీసం పది శాతం కూడా పూర్తి ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. ఈ ఏడాది ప్రతిపాదిత ఇళ్ల నిర్మాణానికి ఎప్పుడు పునాది రాయి పడుతోంది ఇక ఆ దేవుడికే ఎరుక.

ఇళ్లు మంజూరు చేస్తాం: నాగశివరావు, హౌసింగ్ పీడీ, గుంటూరు.

ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణపు పనులను వేగవంతం చేశాం. తాజాగా 2017–18 సంవత్సరానికి 10,959 మంది లబ్ధిదారులను సామాజిక ఆర్థిక సర్వే నుంచి ఎంపిక చేయనున్నాం. అర్హులైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను చేపట్టవచ్చు.

నూతన వధూవరులకు సీఎం ఆశీర్వాదం



వినుకొండ టౌన్: తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, శాసనసభ్యుడు జి.వి. ఆంజనేయులు తనయుడు హరీష్, దేవిమానికల వివాహ రిసెప్షన్ శుక్రవారం గుంటూరులో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యేలు కొమ్మాలపాటి శ్రీధర్, మోదుగుల వేణుగోపాలరెడ్డి, ఇతర నాయకులు పాతూరి నాగభూషణం, రాయపాటి రంగబాబు, చలమారెడ్డి, సినీ నటుడు జయప్రకాష్‌రెడ్డి, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డి వేడుకలకు హాజరయ్యారు.

కూల్చివేతలోనూ నాన్చుడే..

- సెల్లార్ల తొలగింపులో అధికారుల వివక్ష
- అధికార పార్టీ నేతల వ్యాపార సముదాయాల జోలికెళ్లని వైనం
- చిన్న చిన్న వ్యాపారులపైనే ప్రతాపం
- అనధికార కట్టడాలతో పెరిగిపోతున్న ట్రాఫిక్

సాక్షి, గుంటూరు: పట్టణ ప్రణాళికా విభాగం అంటే అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడం. అయితే కొన్నేళ్లుగా నగరపాలక సంస్థలోని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు మాత్రం ఈ అర్థాన్నే మార్చేశారు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పట్టణ అవినీతి విభాగం అనే విధంగా తయారు చేశారు. గుంటూరు నగరం అనధికార నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందంటే పూర్తి అవినీతి అధికారుల పనితీరే కారణం. రాజధాని నగరంగా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ పెద్దలు చెబుతుంటే గుంటూరు నగరంలో మాత్రం గతం కంటే కొత్త మార్పులు ఏమీ జరగకపోగా ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయి నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంటూరు నగరంలో ప్రస్తుతం జరుగుతున్న సెల్లార్ల కూల్చివేతలోనూ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు వివక్షత చూపుతున్నారు. అధికార పార్టీ నేతల హోటళ్లు, వ్యాపార సముదాయాల్లో కనీసం సెల్లార్‌లు లేకపోయినా వారికి నోటీసులు కూడా ఇచ్చిన దాఖలాలు లేవు.

ఎటూచూసినా ట్రాఫిక్ చిక్కులే..

గుంటూరు నగరంలో రాజధాని ప్రకటన నుంచి ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోయింది. నగరంలో ఆక్రమణల తొలగించడం దగ్గర నుంచి రోడ్ల విస్తరణ, అనధికారిక కట్టడాల నిర్మూలన, సెల్లార్లలో వ్యాపార సముదాయాల తొలగింపు వంటి ఏ ఒక్క పనినీ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు సక్రమంగా నిర్వర్తించిన దాఖలాలు లేవు. అధికారులు ఆదేశించగానే హడావుడిగా చిన్న చిన్న వ్యాపారులు, సామాన్యులకు చెందిన వాటిని తొలగించి తొలగించడం పరిపాటిగా మారింది. ఇటీవల జరిగిన ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీమావేశంలో సెల్లార్లలో వ్యాపార సముదాయాలు నడుస్తుండటం వల్ల రోడ్లపై వాహనాలను నిలుపుతున్నారనే అభిప్రాయానికి వచ్చారు. దీంతో జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి కోన శశిధర్ సెల్లార్లలో వ్యాపార సముదాయాలు తొలగించాలని ఆదేశించారు. దీంతో హడావుడిగా గుంటూరు నగరంలోని 124 వ్యాపార సముదాయాలు, ఆసుపత్రులకు పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు నోటీసులు జారీ చేసి కొన్నింటిని తొలగించారు.

ఇవి కనిపించడం లేదా ?

నగర నడిబొడ్డున అరండల్‌పేట పోలీసు స్టేషన్ దగ్గర్లో ఉన్న అధికార పార్టీ నేతకు చెందిన ఓ హోటల్ సెల్లార్‌లో ఏకంగా బార్ అండ్ రెస్టారెంట్ నడుస్తున్నప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదు. అధికార పార్టీ నేతల బంధువులతోపాటు వారి అండదండలు ఉన్న అనేక కార్పొరేట్ ఆసుపత్రుల్లో సెల్లార్లలోనే ఎక్సరే కేంద్రాలు, మెడికల్ షాపులు నడుస్తున్నా ఇవేమీ పట్టించుకోలేదు. నగరం పార్కింగ్‌ను వదిలేసి మిగతా నగంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న చోట మాత్రం అడ్డంగా కొట్టి పడేస్తున్నారు. పూర్తిగా సెల్లార్‌ను మూసివేసి వ్యాపారాలు చేసుకుంటున్న వారి జోలికి మాత్రం వెళ్లడం లేదు.

కొన్ని నెలల క్రితం గుంటూరు నగరంలో అనధికారిక నిర్మాణాలు పెరిగిపోతున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలంటూ సాక్షాత్తు అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి పురపాలక శాఖ మంత్రి నారాయణను కోరారు. ఆయన ఆదేశాలతో రెండు, మూడు రోజులు హడావుడి చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు చిన్న చిన్న స్థలాల్లో వ్యాపారస్తులపై జులుం ప్రదర్శించారు. అనధికారిక నిర్మాణాల తొలగింపును సాకుగా చూపి వీరి వద్ద నుంచి భారీ మొత్తంలో డబ్బులు దండుకుని మిన్నకున్నారు. నగరంలో అనేక ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆక్రమణలు తొలగిస్తున్నట్లు హడావుడి చేసి ఎక్కడి పనులు అక్కడే వదిలేశారు.



తారస్థాయికి చేరిన టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి

నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు అనధికారిక నిర్మాణాలు చేపడుతున్న భవన యజమానుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని వారికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీరి అవినీతి భాగోతానికి ఏకంగా గతంలో ఇక్కడ పని చేసిన ఓ ఐఏఎస్ అధికారి కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. ఇటీవల భారీ స్థాయి అవినీతికి పాల్పడుతున్న ఇద్దరు టౌన్ ప్లానింగ్ అధికారులపై కమిషనర్ అనురాధ సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే.

వర్గీకరణ చేయకపోతే ఆందోళన

నవ్యాంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీనివాసరావు

గుంటూరు(ఆనందపేట): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయాలంటే రాజ్యాంగ నియమాలు ఒప్పుకోవని బీజేపీ చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నవ్యాంధ్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు అన్నారు. బీజేపీ ఎన్నికల సమయంలో వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మళ్లీ మోసగించారని ఎమ్మార్పీఎస్ నాయకులు శుక్రవారం ఆందోళనకు దిగారు. స్థానిక లాడ్జి సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య కొంత సేపు తోపులాట జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ చేయాలన్నారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. మంత్రి ఆదినారాయణ రెడ్డి దళితులను కించపరిచేలా వ్యాఖ్యానించటం దారుణమన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేడ్కర్ ఒక దళితుడనే విషయాన్ని మంత్రి మరిచారని మండిపడ్డారు. కార్యక్రమంలో మల్లవరపు రవిరాజా, కొరిటపాటి ప్రేమ్ కుమార్, జొన్నలగడ్డ నాగేశ్వరరావు, పందుల మంగయ్య, పిడపర్తి విజయ కుమార్, దేవూలూరి బాజి, ముట్లూరి ముక్కంటి, చంటి తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచండి

సర్పంచ్‌లకు డీపీవో అరుణ సూచన



గుంటూరు వెస్ట్: వర్షాకాలం మొదలైన నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జె.అరుణ తనను కలసిన సర్పంచ్‌లను కోరారు. ఇటీవల డీపీవోగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అరుణను జిల్లా సర్పంచ్‌ల సంఘం నాయకులు శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కొన్ని సమస్యలను ఆమె దృష్టికి తీసుకొచ్చారు. దీంతో డాక్టర్ అరుణ స్పందిస్తూ వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఆమెను కలిసిన వారిలో సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు కాటూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ సందాని, ఉపాధ్యక్షుడు వంగవోలు సాంబశివరావు, సర్పంచ్‌ల ఎస్సీ సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నెం సుజాత కిషోర్, మహిళా సంఘం అధ్యక్షురాలు వసుధ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుంటూరు ఈస్ట్: గుర్తు తెలియని వ్యక్తులు జీజీహెచ్‌లో తప్పుడు వివరాలతో చేర్పించిన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ నెల 8వ తేదీ ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని జీజీహెచ్‌లో చేర్పించారు. అతను మృతి చెందడంతో పోలీసులు సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించారు. ఇవి సాక్షి దినపత్రికలో ప్రచురితమవడంతో నగరానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ వివరాలు తెలిపాడు. చుట్టుగుంట సెంటర్‌లో కారులో నుంచి ఇద్దరు వ్యక్తులు అతనిని ఆటోలోకి ఎక్కించి జీజీహెచ్‌కు తీసుకొచ్చారని వివరించాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

టీడీపీ నేతల భూ దురాక్రమణకు అడ్డూ అదుపూ లేకుండాపోతోంది. భూమిని ఆక్రమించుకునేందుకు పచ్చదనంపై సైతం ప్రతాపం చూపుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైఎస్సార్ సీపీకి చెందిన సన్నకారు రైతు సాగు చేస్తున్న దేవాదాయ శాఖకు చెందిన భూమిపై అధికార పార్టీ నేత కన్నుపడింది. ఆ భూమిని బలవంతంగా పొందేందుకు వృద్ధ రైతు సాగు చేస్తున్న 3.62 ఎకరాల పత్తి పంటను పీకివేశారు. మండలంలోని కోమటినేనివారిపాలెం గ్రామంలో ఈ ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకుని పంట పొలాన్ని పరిశీలించిన కౌలు రైతు కోమటినేని శ్రీహరిరావు కన్నీటి పర్యంతమయ్యాడు.


రెండెకరాల్లో టీడీపీ నేతలు పూర్తిస్థాయిలో పీకివేసిన పత్తి మొక్కలు

- పచ్చని పత్తి పంటను పీకేసిన అధికార పార్టీ నాయకుడు
- కన్నీటి పర్యంతమవుతున్న బాధిత వృద్ధ కౌలు రైతు
- మండిపడుతున్న కోమటినేనివారిపాలెం గ్రామస్తులు

టీడీపీ నేతల అరాచకం


మొక్కలు చూపుతూ కన్నీటి పర్యంతమౌతున్న రైతు శ్రీహరిరావు

కోమటినేనివారిపాలెం (చిలకలూరిపేట రూరల్) : మండలంలోని గోవిందపురం గ్రామంలోని శ్రీ భీమేశ్వరస్వామి శ్రీజనార్ధన స్వామి ఆలయానికి కోమటినేనివారిపాలెంలోని సర్వే నెంబర్ 737, 748, 777 లలో 22 ఎకరాల సాగు భూమి ఉంది. దాన్ నికోమటినేనివారిపాలెంలో భూమిలేని 9 మంది నిరుపేద రైతులు 1975 నుంచి కౌలు పద్ధతిలో సాగు చేసుకుంటున్నారు. దేవాదాయ శాఖకు కౌలు సైతం చెల్లిస్తున్నారు. ఈ భూమిపై కన్నేసిన గోవిందపురం ఎంపీటీసీ సభ్యుడు గుత్తా వెంకటేశ్వర్లు తదితరులు దాన్ని స్వాధీనం చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు చేశారు. వేసవి కాలంలో కౌలు ధరను ఎకరానికి ఏడాదికి ఉన్న రూ.6,000ను రెట్టింపు చేస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారులతో చెప్పించారు. అయినా, రైతులు చెల్లిస్తామని అంగీకరించారు.

విత్తనాలు నాటాక కౌలు వేలం..

జూన్ నెలలో కోమటినేనివారిపాలెంకి చెందిన కోమటినేని శ్రీహరిరావు 3.62 ఎకరాల సాగు భూమి దుక్కి దున్ని పత్తి విత్తనాలు నాటేందుకు సిద్ధం చేసుకున్నాడు. వర్షాలు పడటంతో జూలై 12న పత్తి విత్తనాలు నాటాడు. అయితే, దేవాదాయ శాఖ భూములను వేసవిలో గ్రామంలో దండోరా వేయించి బహిరంగ వేలం నిర్వహిస్తారు. ఇందుకు భిన్నంగా భూమి కోమటినేనివారిపాలెంలో ఉంటే అధికారులు గోవిందపురంలోని భీమేశ్వరస్వామి ఆలయంలో జూలై 22న వేలం నిర్వహించారు. దీనిపై 'దేవాలయ భూముల వేలంలో వింత నాటకం' శీర్షికన జూలై 23న 'సాక్షి'లో కథనం వచ్చింది. టీడీపీకి చెందిన వ్యక్తులు కౌలు వేలం పాడినట్లు రికార్డుల్లో అధికారులు నమోదు చేసుకున్నారు. విషయం తెలుసుకున్న శ్రీహరిరావు విత్తనాలు మొలకలు రావటంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించటంతో స్టే మంజూరైంది.

పచ్చని పంట నాశనం..

టీడీపీకి చెందిన గోవిందపురం ఎంపీటీసీ సభ్యుడు గుత్తా వెంకటేశ్వర్లు మరికొందరు వ్యక్తులు వచ్చి మా 3.62 ఎకరాల్లో ఉన్న పత్తి మొక్కలను పీకివేశారు. ఈ భూమిపై కన్నేసి కొంతకాలంగా నన్ను తీవ్రంగా వేధిస్తున్నారు. దశాబ్ధాల కాలం నుంచి సాగు చేస్తున్నాను. ఇప్పటికై నా అధికారులు స్పందించి వారిపై కేసు నమోదు చేసి శిక్షించాలి.

– కోమటినేని శ్రీహరిరావు, బాధిత కౌలు రైతు

మానవత్వం లేని టీడీపీ నేతలు...

కౌలు రైతు శ్రీహరిరావు భార్య పార్వతి క్యాన్సర్‌తో బాధ పడుతుండటంతో చికిత్స నిమిత్తం గురువారం హైదరాబాద్ వెళ్ళారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీటీసీ గుత్తా వెంకటేశ్వర్లు మరో 60 మంది టీడీపీ కార్యకర్తలు వచ్చి అర్ధరాత్రి 2.50 ఎకరాల పొలంలోని పత్తి మొక్కలను పీకేశారు. అలాగే, శుక్రవారం తెల్లవారుజామున సైతం మరో ఎకరంన్నర పొలంలోని పత్తి మొక్కలను తొలగించారు. విషయం తెలుసుకున్న శ్రీహరి పీకిన మొక్కలను చూసి కన్నీటిపర్యంతమయ్యాడు. టీడీపీ నేతల తీరుపై స్థానికులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రూరల్ పోలీసులకు బాధితుడు సమాచారం అందించాడు. దీంతో రూరల్ ఎస్ఐ ఉదయ్‌బాబు నేతృత్వంలోని సిబ్బంది వచ్చి పంట పొలాన్ని పరిశీలించారు.

మోకీళ్ల మార్పిడి ఆపరేషన్ ఫీజుల తగ్గింపు


మాట్లాడుతున్న డాక్టర్ నరేంద్రరెడ్డి, పక్కన డాక్టర్ సాంబశివారెడ్డి

గుంటూరు మెడికల్ : ఇంప్లాంట్ల ధరలు తగ్గడంతో మోకీళ్ళ మార్పిడి ఆపరేషన్లు సైతం తక్కువ ఫీజుతో చేస్తున్నామని ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, సాయిభాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి చెప్పారు. గుంటూరు బ్రాడీపేటలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దేశంలో సర్జికల్ తయారీ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు మోకీళ్ళ మార్పిడి ఆపరేషన్‌లకు వినియోగించే ఇంప్లాంట్ల ధరలను భారీగా తగ్గిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. అందులో భాగంగా తమ ఆసుపత్రిలో అమెరికా బ్రాండెడ్ ఇంప్లాంట్ ఒక కాలుకు వినియోగించినందుకు రూ.1.40 లక్షలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో రూ.1.60 లక్షలు తీసుకునేవారమని వెల్లడించారు. మోకీళ్ళ మార్పిడి ఆపరేషన్‌లలో నూటికి 95 శాతం మందికి ఈ మెటల్‌నే వినియోగిస్తున్నట్లు చెప్పారు. అలాగే, ఇతర మెటల్స్‌తో తయారైన ఇంప్లాంట్స్‌కు సంబంధించి కూడా వేర్వేరుగా తగ్గింపు ధరలు వర్తిస్తాయని వివరించారు. ఇంప్లాంట్స్ ధరలు తగ్గించడం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు మాత్రమే ఇబ్బందికరమైన పరిస్థితులు ఉంటాయని, చిన్న నగరాల్లో మోకీళ్ళ మార్పిడి ఆపరేషన్లు చేసే వైద్యులకు ఎలాంటి సమస్యలు ఉండవని స్పష్టం చేశారు. తగ్గించిన ధరలతో తాము శనివారం నుంచే ఆపరేషన్‌లను నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సీఈవో డాక్టర్ యరగూటి సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

చిన్నారి చిక్కుకున్న బోరు బావి మూసివేత



వినుకొండ టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించి, ఉత్కంఠతను రేపి బాలుడి ప్రమాదానికి కారణమైన బోరు బావిని అధికారులు ఎట్టకేలకు శుక్రవారం పూడ్పించి వేసేందుకు చర్యలు తీసుకున్నారు. నాలుగు రోజుల క్రితం మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో బాలుడు అనుమల మూరి చంద్రశేఖర్ ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయి 11 గంటల పాటు పోరాడి మృత్యుంజయుడై తిరిగి వచ్చిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదానికి కారణమైన బోరు బావిని, బాలుడిని రక్షించేందుకు తవ్విన పెద్ద గొయ్యిని జేసీబీ సహాయంతో పూడ్పించారు. ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, వీఆర్వో శివనాగ మల్లేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ సీహెచ్ హైమావతి పర్యవేక్షించారు.

రేపు ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం

రేపల్లె రూరల్ : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు గుంటూరులోని మల్లయ్య లింగం భవన్‌లో నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోడే గౌరీశంకర్ చెప్పారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు, సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్, ఎయిడెడ్ పాఠశాలలో పోస్టుల భర్తీ, కరువు భత్యం చెల్లింపు, పీఆర్‌సీ ఎరియర్స్ తదితర అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు. సమావేశానికి ఉపాధ్యాయ సంఘం ఎమ్మెల్సీ కత్తి నరసింహారావు, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర బాధ్యులు, రాష్ట్ర కౌన్సిలర్‌లు, జిల్లా కౌన్సిలర్‌లు, జోన్ కన్వీనర్‌లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

31న విద్యారంగ సమస్యలపై సదస్సు

గుంటూరు ఎడ్యుకేషన్ : విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న 'విద్యా రంగ సమస్యలు – ప్రభుత్వ పాత్ర' అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ. అయ్యస్వామి తెలిపారు. బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా గుంటూరులోని జెడ్పీ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ, పలువురు ఎమ్మెల్సీలు, విద్యావేత్తలు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు హాజరుకానున్నారని వివరించారు. సంక్షేమ హాస్టళ్ళలో మెస్ చార్జీలను 50 శాతం పెంచుతున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటి వరకూ జీవో విడుదల చేయలేదన్నారు. అదే విధంగా రాజధాని అమరావతిలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలన్నారు. జేఏసీ నాయకులు కుర్రం శ్రీనివాస్, నాగరాజు, ఇస్రాయిల్, మహేష్ పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

డీఆర్‌డీఏ పీడీ అబీబ్ బాషా


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ షేక్ అబీబ్‌బాషా

రేపల్లె రూరల్ : ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత స్వయం సహాయ సంఘాలపై ఉందని డీఆర్‌డీఏ పీడీ షేక్ అబీబ్‌బాషా చెప్పారు. స్థానిక స్త్రీశక్తి భవన్‌లో శుక్రవారం వెలుగు సమాఖ్యల ఆఫీస్ బ్యారర్ లీడర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 6 నుంచి 7 మండలాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా క్లస్టర్‌లలోని ఒక్కొక్క మండలంలో ఐదుగురు చొప్పున మహిళలతో మండల సమాఖ్యలను ఏర్పాటు చేశామని తెలిపారు. వీరు నిరుపేద, పేద సభ్యులకు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, సేవలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సబ్ ప్లాన్ నిధులపై అవగాహన కల్పించాలని సూచించారు. రుణాలు పొందిన మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. రుణాలు పొందిన మహిళలు తిరిగి వాటిని సకాలంలో చెల్లించడంతో కలిగే లాభాలను వివరించాలని చెప్పారు. అలాగే, లీడర్లు రోజువారీ నిర్వహించే విధుల వివరాలను రికార్డులలో పొందుపరచాలన్నారు. సభ్యులకు కూడా లీడర్లు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీపీఎం ఐవీఆర్. సాంబశివరావు, డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ ప్రమీల, ఏపీఎం జీ. రాము, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : బాపట్ల - అంజయ్య : 95055 17849 ; బాపట్ల టౌన్ - కోటేశ్వరరావు : 96762 03348
కర్లపాలెం - ఏడుకొండల రెడ్డి : 98665 59513 ; పిట్టలవానిపాలెం - కోటి రెడ్డి : 93916 59196



క్లిక్‌మనిపిస్తే.. అద్భుతాలే!

- బాపట్ల ఫొటోగ్రాఫర్‌కు ఎఫ్ఐపీ
- నేడు ప్రపంచ ఫొటోగ్రాఫర్స్ దినోత్సవం

బాపట్ల: జీవితంలోని మధురస్మృతులన్నీ దాచుకునే దృశ్య సంచిక ఫోటో...ఒకప్పుడు నల్లని పేపర్‌పై బ్లాక్ అండ్ వైట్ ఫోటోలు అతికిస్తేనే ఆహా...ఓహో అనేవారు. ప్రస్తుత హైటెక్ యుగంలో ఫొటోల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఫొటోలకు మరింత వన్నెతెచ్చి ఆల్బమ్స్‌లో పొందుపరుస్తున్నారు. ఈ నేపథ్యంలో బాపట్ల మండలం, ముత్తాయపాలెం గ్రామానికి చెందిన పీవీఎస్ నాగరాజు ఫొటోగ్రాఫర్‌గా అంతర్జాతీయంగా ఖ్యాతిని గడిస్తున్నారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రాఫర్ దినోత్సవం సందర్భంగా ఆయనపై ప్రత్యేక కథనం. పీవీఎస్ నాగరాజు మండలం నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఏదో ఒక అవార్డు సాధించడం ప్రతి ఏడాది చూస్తున్నానే ఉన్నాం. గతేడాది జూలైలో అమెరికాలోని ఇమేజ్ కోలిగ్ సొసైటీ అవార్డు సొంతం చేసుకుంటే ఈ ఏడాది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫి(ఎఫ్ఐపీ) ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యాడు. గ్రామీణ ప్రాంతాల ప్రజల స్థితిగతులు, సహాజసిద్ధంగా ఉండి ఆహ్లాదకరమైన వాతావరణాలను చూపించే ఆయన ఛాయాచిత్రాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డుల సాధించాయి. సాధారణంగా ఫొటోగ్రాఫర్స్ నిత్యం ప్రోగ్రామ్స్ మాట్లాడుకునే పనిలో నిమగ్నమవుతుంటే...నాగరాజు మాత్రం ప్రకృతి ప్రేమికుడిగా ప్రకృతిలో కనిపించే వన్యప్రాణుల దృశ్యాలు తన కెమెరాలో బందించుకునే పనిలో నిమగ్నమవుతుంటాడు.



ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీకి ఎంపికైన ఫొటో

2017లో అందుకున్న అవార్డు..

గిరిజనుల జీవన విధానంపై 17చిత్రాలు తీసి జూలైలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫికి పంపారు.వాటిలో మూడు అంతర్జాతీయ అవార్డుకు ఎంపిక కాగా మిగిలిన మూడు చిత్రాలకు ప్రోత్సాహక బహుమతులు వచ్చాయి. ఈమేరకు ఎఫ్ఐపీ కార్యదర్శి బి.కె.సింహా ఎంపికైన ఫొటోలను వెల్లడించినట్లు నాగరాజు తెలిపారు.

2016లో అందుకున్న అవార్డులు..

గతేడాది జూలైలో అమెరికాలోని ఇమేజ్ కోలిగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కాంఫిటేషన్‌లో గిరిజనుల జీవనశైలిపై తీసిన 12 ఛాయాచిత్రాలు ప్రథమ స్థానంలో నిలిచాయి. దీంతో అమెరికాకు చెందిన కోలిగ్ సొసైటీలో పీవీఎస్ కు జీవితకాల సభ్యత్వాన్ని కల్పించడంతోపాటు, అమెరికా పురస్కారం (హానరి), సర్టిఫికేట్లను ఈ మెయిల్ ద్వారా అందజేశారు. గతేడాది మార్చిలో పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కాంఫిటేషన్‌లో ఉత్తమ పురస్కారంతో పాటు, రూ. 2 వేల నగదు, మెమోంటోను అందుకున్నారు. గతేడాది ఏప్రిల్‌లో న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కాంఫిటేషన్‌లో ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఏప్రిల్‌లో కలకత్తాలో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. జూన్‌లో పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన అంతర్జాతీయ కాంఫిటేషన్‌లో ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. ఆగస్టులో న్యూఢిల్లీలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ కాంఫిటేషన్‌లో ఉత్తమ పురస్కారం లభించింది.

ఫొటోగ్రఫీ అంటే ప్రాణం



ఫొటోగ్రఫీ అంటే నాకు ప్రాణం. ఇంకా ఎన్నో అందాలను క్లిక్‌మనిపించాలని ఉంది. గ్రామీణ ప్రకృతి అందాలు చూస్తుంటే కెమెరాలో బందించాలని ఆశగా ఉంటుంది.

–నాగరాజు

ఆంజనేయస్వామికి వెండి వస్తువులు బహూకరణ



ఆంజనేయస్వామికి వెండి ఆభరణాలను అందిస్తున్న ఉమ్మారెడ్డి అంకమ్మ దంపతులు

బాపట్ల టౌన్: పట్టణంలోని చీలురోడ్డులోని శ్రీసీతారామచంద్రస్వామివారి దేవాయలంలో ఉన్న ఆంజనేయస్వామికి ఉమ్మారెడ్డి అంకమ్మ దంపతులు వెండి వస్తువులు బహుకరించారు. శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామికి వెండి కవచం, గధ, చెవులు అందించారు. అర్చకులు ఆర్.శ్రీనివాసాచార్యులు, పవన్‌సాయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చందనంతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ



శ్రీకన్యాకాపరమేశ్వరి అమ్మవారు

బాపట్ల : శ్రావణ శుక్రవారం సందర్భంగా కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చందనంతో ప్రత్యేక అలంకరణ చేపట్టారు. ఆర్య,వైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తటపర్తి నారాయణ, కోళ్ళపూడి సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బూర్లె అనిల్‌కుమార్, సహాయ కార్యదర్శి ఎండూరి రమేష్, నాగవరపు క్రిష్ణమూర్తి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల

నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
లై	అన్నపూర్ణ
ఫిదా	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస

ఖాజీపాలెంలో..

జయజానకీ నాయక	విజయలక్ష్మి

కర్లపాలెంలో..

నేనే రాజు నేనే మంత్రి	తిరుమల వెంకటేశ్వర

పిట్టవానిపాలెంలో...

జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్

నెలాఖరు లోపు సర్వే పూర్తి చేయాలి

తెనాలి డివిజనల్ పంచాయితీ అధికారి వీవీఎం లక్ష్మణరావు



అధికారి వీవీఎం లక్ష్మణరావు

బాపట్ల: గ్రామాల్లో ప్రాపర్టీ సర్వే ఈనెలాఖరు లోపు పూర్తి చేయాలని తెనాలి డివిజనల్ పంచాయితీ అధికారి వీవీఎం లక్ష్మణరావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాపర్టీ సర్వే ఆధారంగానే పన్నులు విధానం అమలు చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న స్థలం విలువను సబ్‌రిజిస్ట్రార్ నిర్ణయంతోపాటు గృహానికి సంబంధించిన అంచనాలను రోడ్డు భవనాల శాఖ నిర్వహింస్తుందని తెలిపారు. వివిధ శాఖల సూచనల మేరకు క్రోడీకరించి ఇంటి పన్నులు ఏమేరకు కుదించాలనే అంశాలను ప్రభుత్వం నిర్ణయిస్తుందని తెలిపారు. ఇంటి పన్నులు విధించేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా గ్రామీణ డ్రెయినేజీలు శుభ్రం చేయాలని సూచించారు. సమావేశంలో ఈవోపీఆర్డీ నిజాంపట్నం వీరభద్రరరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెవెన్యూ సభలకు 15 అర్జీలు



రెవెన్యూ గ్రామసభలో పాల్గొన్న తహసీల్దార్ ప్రసాద్ అధికారులు

యాజలి(కర్లపాలెం): పట్టాదారు పాస్ పుస్తకాల కోసం రైతులు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎన్‌వీ ప్రసాద్ తెలిపారు. మండలంలోని యాజలి, దమ్మనవారిపాలెం గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ గ్రామసభలు జరిగాయి. ప్రసాద్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో కలిపి మొత్తం 15 అర్జీలు అందాయని తెలిపారు. రైతుల భూమి సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని చెప్పారు. అడంగల్, 1బి ఆన్‌లైన్ నమోదు, సర్వే నంబర్లలో తప్పులు సరిచేయించుకోవటం వంటివి గ్రామసభల ద్వారా చేస్తామని తహసీల్దార్ వివరించారు. కార్యక్రమంలో ఆర్ఐ సాంబశివరావు, సర్వేయర్ లక్ష్మీనారాయణ, వీఆర్వోలు ఎ.అబ్రహం, యశ్వంతి, రైతులు పాల్గొన్నారు.

దాసు మృతి పార్టీకి తీరని లోటు



పేరలి(కర్లపాలెం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సలగల దాసు మృతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. పేరలి గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సలగల దాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందటంతో ఆయన స్వగృహంలో శుక్రవారం జరిగిన పెద్దకర్మకు ఎమ్మెల్యే కోన రఘుపతి హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాస్ కుమారుడు ధర్మేంద్రను పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే కోన రఘుపతి వెంట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి, బాపట్ల రూరల్ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యారం ఇసాక్ ఉన్నారు.

మార్కెటింగ్ కోర్సులు అందించాలి

రిటైర్డు ఆచార్యులు డాక్టరు ఎం.చిట్టిబాబు

బాపట్ల టౌన్: డిగ్రీస్థాయిలోనే మార్కెట్ ఓరియంటేడ్ కోర్సులను విద్యార్థులకు అందించాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం రిటైర్డు ఆచార్యులు డాక్టరు ఎం.చిట్టిబాబు పేర్కొన్నారు. బాపట్లలోని మానవ వనరుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన డిగ్రీ కళాశాలల అధ్యాపకుల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. బేసిక్ అప్‌లెడ్ స్టాటెస్టిక్స్, ఎకనమిక్స్ బోధన అంశాలపై విద్యార్థులకు సరళంగా అర్ధమయ్యే రీతిలో బోధించాలని సూచించారు.

పంచాయతీ కార్యాలయం ప్రారంభమయ్యేనా!

- నిధులు లేక వసతులు సమకూరని భవనం
- నాలుగేళ్లుగా నిరుపయోగంగా భవనం

కర్లపాలెం: బోలాయపాలెం గ్రామ పంచాయతీ భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో పంచాయతీ సమావేశాలకు అసౌకర్యంగా ఉందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీకి నూతన భవనం నిర్మించేందుకు 2012–13 సంవత్సరానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ నిధులు రూ.10లక్షలు మంజూరయ్యాయి. అప్పటి గ్రామ సర్పంచి కారంకి ప్రసాద్ గ్రామంలోని పాఠశాల సమీపంలో పంచాయతీకి నూతన భవనాన్ని నిర్మించారు. అయితే నిధుల కొరత కారణంగా భవనానికి కావాల్సిన కనీస వసతులు కల్పించలేదు. ప్రస్తుతం కమ్యూనిటీ హాలులో పంచాయతీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వ పరంగా జరిగే గ్రామసభలు, పంచాయతీ జనరల్‌బాడీ సమావేశాలకు ఈ హాలు వేదికవుతోంది. బోలాయపాలెం గ్రామ పంచాయతీతో పాటుగా నల్లమోతువారిపాలెం, పెదగొల్లపాలెం గ్రామ పంచాయతీలకు ఉపాధి హామీ నిధులు ఒక్కొక్క దానికి రూ.13 లక్షలు రావటంతో నూతన భవనాలను నిర్మించి ప్రారంభించుకున్నారు. బోలాయపాలెం పంచాయతీ భవనానికి కూడా మరో రూ.3 లక్షలు నిధులు మంజూరైతేనే భవనానికి కావాల్సిన వసతులు సమకూరతాయి.



ప్రారంభోత్సవానికి నోచుకోని బోలాయపాలెం పంచాయతీ భవనం

అధికారులు పట్టించుకోవటం లేదు



పంచాయతీ భవనాన్ని ప్రారంభించాలంటే ఇంకా రూ.3లక్షల నిధులు కావాలి. నిధులు మంజూరు చేయాలని అధికారులను ఎన్నిసార్లు అడిగినా పట్టించుకోవటం లేదు. ప్రతిపాదనలు పంపామంటున్నారే కాని నిధులు విడుదల చేయడం లేదు. అధికారులు స్పందించి కనీస వసతులు కల్పించాలి.

– కారంకి పద్మ సర్పంచి

భవనం నిరుపయోగంగా ఉంది



గ్రామ పంచాయతీ రూ.10 లక్షలతో భవనం నిర్మించినప్పటికీ ప్రారంభించకపోవటంతో నిరుపయోగంగా ఉంది. పంచాయతీ వార్డు సభ్యుల సమావేశం జరగాలన్నా ప్రభుత్వ గ్రామ సభలు జరగాలన్నా కమ్యూనిటీ భవనంలో జరుపుకోవాల్సి వస్తుంది. పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తే సమావేశాలకు సౌకర్యంగా ఉంటుంది.

– అరుంధతి ఉప సర్పంచి

ప్రతిపాదనలు పంపాం



బోలాయపాలెం పంచాయతీ చిన్నది కావటం వలన ఆదాయం తక్కువగా ఉంది. పంచాయతీ భవనం పూర్తి చేసేందుకు ఉపాధిహామి నిధుల కోసం ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే మిగిలిన పనులు చేయించి భవనం ప్రారంభిస్తాం.

–ఎస్.శరత్‌బాబు ఇన్‌చార్జి ఎంపీడీవో

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామ సభలు



పట్టాదారు పాసుపుస్తకం అందజేస్తున్న తహసీల్దార్ సుధారాణి

చందోలు(పిట్టలవానిపాలెం): భూసమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్ధార్ చిన్నం సుధారాణి తెలిపారు.మండలంలోని చందోలు గ్రామంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రధానంగా భూములు ఆన్‌లైన్,అడంగల్,1బి ఆన్‌లైన్ నమోదు చేయించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీధర్, ఆర్ఐ స్వప్న, వీఆర్వోలు ప్రసన్న, వీరనాయుడు, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జోష్‌బాబు,కంప్యూటర్ ఆపరేటర్ చేబ్రోలు వరప్రసాద్,తదితరులు ఉన్నారు.

నేడు రెండు గ్రామాల్లో రెవెన్యూ సభలు

కర్లపాలెం: మండలంలోని ఏట్రవారిపాలెం, పాతనందాయపాలెం గ్రామాల్లో శనివారం రెవెెన్యూ గ్రామసభలు జరుగుతాయని తహసీల్దార్ ఎన్‌వీ ప్రసాద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఏట్రవారిపాలెంలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, పాతనందాయపాలెం గ్రామంలో 11 గంటల నుంచి 2 గంటల వరకు రెవెన్యూ గ్రామసభలు జరుగుతాయని ఆయన తెలిపారు. భూసమస్యలు ఉన్న రైతులు రెవెన్యూ సభలకు వచ్చి అర్జీలు ఇవ్వాలని తహసీల్దార్ కోరారు.

అడవిపల్లిపాలెం వద్ద జెట్టీ నిర్మాణం

– ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



అడవిపల్లిపాలెం(బాపట్ల): మండలంలోని అడవిపల్లిపాలెం వద్ద రూ.2.37కోట్లుతో సముద్రంలోకి డ్రైనేజీ కలిసే ప్రదేశంలో పడవలు లంగర్ వేసుకునేందుకు జెట్టీ నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్ తెలిపారు.వేటకు వెళ్లి వచ్చిన పడవలు సముద్రంలోనే లంగర్ వేయటం వల్ల మత్స్యకారులు ఇబ్బందులు పడటంతో జెట్టీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. జెట్టీ పనులు వేగవంతంగా చేపట్టాలని కాంట్రాక్టర్ పిచ్చిరెడ్డికి సూచించారు. సూర్యలంక సముద్రతీరంలో నిర్మిస్తున్న మల్టీ తుఫాన్‌షెల్టర్ పనులను సతీష్‌ప్రభాకర్ పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ హైస్కూలులో చేపట్టనున్న క్రీడా వికాస కేంద్రం ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్సీ అన్నంతో పాటు అడవిపల్లిపాలెం సర్పంచ్ బొడ్డు సుబ్బారెడ్డి, కావూరి శ్రీనివాసరెడ్డి, నక్కా వీరారెడ్డి ఉన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో నేడు రుణమేళా

పిట్టలవానిపాలెం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం రుణమేళా జరుగుతుందని ఎంపీడీవో కాళీవరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, క్రిస్టియన్ కార్పొరేషన్ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న యువతీ, యువకులు శనివారం జరిగే రుణమేళాకు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. గతేడాది రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు గతంలో రుణం పొందని వారు ఈరుణ మేళాకు హాజరు కావాలని సూచించారు.

బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడిగా ముప్పలనేని



బాపట్ల: ఎట్టకేలకు బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడిగా ముప్పలనేని శేషగిరిరావు ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం ముప్పలనేని శేషగిరిరావు, చెన్నుపాటి సోమయ్య పోటీపడగా 75ఓట్లు శేషగిరిరావుకు, 58ఓట్లు సోమయ్యకు వచ్చాయి. మొత్తం 153మంది సభ్యులు కాగా 133మంది మాత్రమే హాజరయ్యారు. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని కార్యదర్శి మానం నాగేశ్వరరావు గతేడాది షెడ్యూల్ విడుదల చేశారు. అయితే అప్పటి అధ్యక్షుడిగా ఉన్న ముప్పలనేని శేషగిరిరావు వర్గం ఓటింగ్‌లో పాల్గొనకపోవటంతో చెన్నుపాటి సోమయ్యనే అధ్యక్షుడిగా ప్రకటించుకున్నారు.అయితే శేషగిరిరావు వర్గం కోర్టును ఆశ్రయించటంతో ఎన్నిక నిలిచిపోయింది. తాజాగా ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఉత్తర్వులు అందటంతో ఎన్నికల అధికారిగా, తాత్కాలిక అధ్యక్షుడిగా ఎన్నికైన పెద్దిసుబ్బారావు శుక్రవారం ఎన్నికలు నిర్వహించారు. 133 సభ్యులలో 75మంది శేషగిరిరావును ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చెన్నుపాటి వర్గంలో పాలడుగు పాపారావు, శివరామకృష్ణ నిలబడగా, శేషగిరిరావు వర్గంలో పులిపాక రాఘురామ్, తాళ్ళూరు రామకృష్ణా పోటీలో ఉన్నారు. కార్యదర్శి పదవికి చెన్నుపాటి వర్గం నుంచి మానం నాగేశ్వరరావు, శేషగిరిరావు వర్గం నుంచి కారుమంచి లక్ష్మీనారాయణ పోటీల్లో ఉన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

– డాక్టర్ పీసీ సాయిబాబు

బాపట్ల: భారతీయుల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిన ఘనుడు సుభాష్‌చంద్రబోస్ అని ఆదివాసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి తిరువీధుల శంకరప్రసాద్ తెలిపారు. చంద్రబోస్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివాసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరువీధుల మాట్లాడుతూ సింగపూర్‌లో భారత ప్రవాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి భారతీయుల సత్తా చాటిన ఘనుడన్నారు. స్వరాజ్య సాధనకు ఇండియన్ నేషనల్ ఆర్మీని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కారుమంచి ఏసుపాదం, జంపాని శ్రీనివాసరావు, డేగల ప్రసాద్, పి. వెంకటేశ్వరరావు, ఎస్. శ్రీనివాసరావు, చలంచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఆదివాసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్‌కు పూలమాలలు వేస్తున్న నాయకులు

ఫోరం ఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో..

ఫోరం ఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టరు పి.సి.సాయిబాబు ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుభాష్ చంద్రబోసు ఉద్యమాలను సాయిబాబు గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు లంబు సాంబశివరావు, బడుగు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతితో ఎమ్మార్ టీకాల కార్యక్రమం

పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు శివారు రెడ్డిపాలెం సెంటర్‌లోని విజ్ఞాన భారతి హైస్కూలు విద్యార్థులకు శుక్రవారం చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎమ్మార్ టీకాలు వేశారు. ఈసందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి రూతమ్మ మాట్లాడుతూ 9 ఏళ్ల నుంచి 15 ఏళ్ల లోపు వయస్సు గల విద్యార్థులకు ఈ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. తట్టు, రూబెల్లా వ్యాధి సోకకుండా దేశవ్యాప్తంగా ప్రభుత్వం ఈటీకాను వేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 300 మంది విద్యార్థులకు టీకాను వేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, వాణి, జానీ, అనిత పాల్గొన్నారు.



ఎమ్మార్ టీకా వేస్తున్న సిబ్బంది

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.



మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీ లేవు

జీజీహెచ్ వైద్యసేవలు



10 నెంబరు గది – ఫిట్స్, నరముల జబ్బులు
20 నెంబరు గది– మూత్ర పిండాల వ్యాధులు
26 నెంబరు గది – యూరాలజీ
15 నెంబరు గది – జీర్ణ కోశ వ్యాధులు
24 నెంబరు గది – రక్తపరీక్షలు
4 నెంబరు గది – ఎక్సరే పరీక్షలు
12 నెంబరు గది – అల్ట్రాసౌండ్ పరీక్షలు
2 నెంబరు గది – ఓపీ (ఉదయం 8 – 11.30 గంటల వరకు)

శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ జరుగుతుంది.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



ఆర్టీసీ బస్సుల ఖాళీలు(18–08–17)
గుంటూరు నుంచి బెంగుళూరు (లగ్జరీ)
సాయంత్రం 6.00గంటలు .సీట్లు 29 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర)
రాత్రి 9.45 గంటలు సీట్లు 0 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర)
రాత్రి 8.15 గంటలు.సీట్లు 26 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ)
రాత్రి 10.45 గంటలు. సీట్లు 27 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా)
రాత్రి 10.45 గంటలు .సీట్లు 6 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా)
రాత్రి 11.15 గంటలు సీట్లు 38 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ)
రాత్రి 8.30 గంటలుసీట్లు 31 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)
రాత్రి 10.30 గంటలు.సీట్లు 33 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)
సాయంత్రం 6.45గంటలు.సీట్లు 31 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)
రాత్రి 9.45 గంటలు.సీట్లు 31 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)
రాత్రి 9.45 గంటలు.సీట్లు 17 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)
రాత్రి 10.15 గంటలు. సీట్లు 22 ఖాళీలు

– పాత గుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్ : నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం శుక్రవారం 500.30 అడుగుల వద్ద ఉంది. ఇది 115.7846 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 629 , లాసెస్ 221 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 850 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్‌కు వచ్చే ఇన్‌ఫ్లో పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నుంచి 780.00 అడుగుల వద్ద ఉంది. ఇది 20.3650 టీఎంసీలకు సమానం.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శుక్రవారం 4,012 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 1410 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 962, తూర్పు కాల్వకు 396, పశ్చిమ కాల్వకు 201, నిజాంపట్నం కాలువకు 360, హై లెవల్ చానల్‌కు 160 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి టౌన్ : తెనాలి మార్కెట్‌లో శుక్రవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.900, గరిష్ట ధర రూ.1500, మోడల్ ధర రూ.1250 పలికింది.

పసుపు ధరలు

దుగ్గిరాల : స్థానిక పసుపు మార్కెట్ యార్డులో శుక్రవారం 774 బస్తాలు పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.4,825. గరిష్ట ధర రూ.7,025. మోడల్ ధర రూ.6,850 పలికింది. కాయ కనిష్ట ధర రూ.5,425. గరిష్ట ధర రూ.6,891. మోడల్ ధర రూ.6,750 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	54	దోస	14
వంకాయ	30	సొర	14
బెండ	21	పొట్ల	15
మిర్చి	23	పెద్ద చిక్కుళ్ళు	34
కాకర	18	చామ	28
బీర	20	బీట్‌రూట్	26
క్యాబేజి	19	కీర	24
క్యారెట్	60	ఫ్రెంచిబీన్స్	60
దొండ	20	క్యాప్సికం	49
బంగాళదుంప	16	అల్లం	70
ఉల్లిపాయలు	20		
గోరుచిక్కుళ్లు	24		

– కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర :	90, 97, 107
చికెన్ విత్ స్కిన్ :	174
చికెన్ స్కిన్‌లెస్ :	184

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛత్తీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

28.0°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్



హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 డేరింగ్‌బాజ్ 2

రోడ్డు ప్రమాదంలో దంపతుల దుర్మరణం

- చికిత్స కోసం నరసరావుపేట వెళ్లి వస్తుండగా దుర్ఘటన
- బైక్‌ను ఢీకొట్టిన మినీ లారీ



సంఘటన స్థలంలో దంపతుల మృతదేహాలు

నరసరావుపేట రూరల్ :

రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి చెందిన సంఘటన మండలంలోని పెట్లూరివారిపాలెం గ్రామ సమీపంలో గుంటూరు- కర్నూలు జాతీయ రహదారిపై శుక్రవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసుల కథనం.. ప్రకారం పెట్లూరివారిపాలెం గ్రామానికి చెందిన కొల్లి కోటయ్య(40), భార్య రాజ్యలక్ష్మి(35) దంపతులు చికిత్స నిమిత్తం నరసరావు పట్టణంలోని ఆసుపత్రికి ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి వెళుతున్నారు. మరో ఐదు నిమిషాల్లో ఇంటికి చేరేలోపు లారీ రూపంలో వారిని మృత్యువు కబళించింది. గ్రామానికి కొద్ది దూరంలోనే ఎదురుగా వస్తున్న మినీ లారీ వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో దంపతులు అక్కడికక్కడే మృతి చెందారు. మినీ లారీ పక్కనున్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. డ్రైవర్ పరారీలో ఉన్నాడు. సంఘటన విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్ద సంఖ్యలో అక్కడకి చేరుకున్నారు. అదే సమయంలో వినుకొండ వెళుతున్న మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి సంఘటన స్థలాల్ని పరిశీలించి మృతులకు సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం తరఫున కృషి చేస్తామని చెప్పారు. మృతదేహాల్ని పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్‌ఐ ఎ.వి. బ్రహ్మం తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుని మృతి

బెల్లంకొండ : విద్యుత్ షాక్‌తో యువకుడు దుర్మరణం పాలైన ఘటన మాచాయపాలెంలో శుక్రవారం చోటు చేసుకుంది. మారబోయిన.బాలకృష్ణ (19) ఉదయాన్న ఇంట్లో ఉన్న మోటార్ కరెంటు తీగ తెగిపోవడంతో కలిపేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో విద్యుత్ ప్రవహించడంతో షాక్ కొట్టి చనిపోయాడు.

వివాహిత హత్యకేసులో ఇద్దరి అరెస్టు

దాచేపల్లి : మండలంలోని భట్రుపాలెం గ్రామానికి చెందిన కేశావత్ పార్వతీబాయి హత్య కేసులో నిందితుల్ని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కట్టా ఆనంద్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సంఘటన వివరాల్ని వెల్లడించారు. గ్రామానికి చెందిన కేశావత్ కృష్ణా నాయక్ భార్య అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పని చేస్తోంది. మనస్పర్థలు రావడంతో ఐదేళ్ల కిందట విడిపోయారు. పార్వతీబాయికి తన అన్న సైదానాయక్‌తో వివాహేతర సంబంధం ఉందనే అనుమానం కృష్ణానాయక్‌కు ఉండేది. ఈ నేపథ్యంలో ఈనెల 8వ తేదీన పొలంలో పనిచేస్తున్న పార్వతీబాయిని అన్న సైదానాయక్ సహకారంతో కృష్ణా నాయక్ బండరాయితో కొట్టి హత్య చేశాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సీఐ ఆళహరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు. కేసులో నిందితులైన కృష్ణా నాయక్, సైదానాయక్‌లు వీఆర్వో ఆదినారాయణ వద్ద లొంగిపోయారు. వీఆర్వో వీరిని పోలీసుల వద్దకు తీసుకెళ్లడంతో అరెస్టు చేశారు. నిందితుల్ని గురజాల కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ వెల్లడించారు.



నిందితులతో ఎస్‌ఐ ఆనంద్

చెల్లని చెక్కు కేసులో జైలు, జరిమానా

తెనాలి రూరల్ : చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. మున్సిపల్ ఉద్యోగి అయిన వాదినాల ప్రసాద్ నగదు లావాదేవీలకు సంబంధించి కఠారి వెంకట్రావు (హరీష్)కు 2015లో చెక్కు ఇచ్చారు. అది బౌన్స్ అవడంతో కోర్టును ఆశ్రయించారు. సాక్ష్యాధారాల్ని పరిశీలించిన మొదటి అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కె. రామకృష్ణ నిందితుడికి ఏడాది సాధారణ జైలుశిక్ష, రూ. మూడు లక్షల జరిమానా విధించారు. ఫిర్యాదికి నష్ట పరిహారం కింద రూ. 2.80 లక్షలు చెల్లించాలని, లేనిపక్షంలో అదనంగా మరో రెండు నెలల జైలుశిక్ష అనుభవించాలన్నారు. ఫిర్యాది తరఫున గోపాలం శివనాగేశ్వరరావు వాదించారు.

బస్సు కింద పడి గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

తెనాలి రూరల్ : బస్సు కింద పడి గుర్తు తెలియని వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శుక్రవారం తెనాలి ఆర్టీసీ బస్టాండ్‌లో చోటు చేసుకుంది. తెనాలి నుంచి కొత్తూరులంక వెళ్లే ఆర్టీసీ బస్సును డిపోలో నుంచి బస్టాండ్‌లోని పాయింట్‌కు డ్రైవర్ తీసుకు వస్తుండగా, 65 ఏళ్ల వయసున్న వృద్ధురాలు వెనుక చక్రాల కింద పడి తీవ్రంగా గాయ పడింది. కొన ఊపిరితో ఉన్న ఆమెను 108 వాహనంలో తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఘటన జరిగిన చోట బియ్యం ఉన్న సంచి, భోజన పొట్లాం పడి ఉన్నాయి. యాచకురాలయి ఉంటుందని భావిస్తున్నారు. టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



బస్సు కింద వృద్ధురాలి మృతదేహం

కాల్వలో కొట్టుకుపోయి వ్యక్తి మృతి

చిన కాకుమాను (కాకుమాను) : కొమ్మమూరు చానల్‌లో వ్యక్తి కొట్టుకుపోయి మృతి చెందిన సంఘటన శుక్రవారం అప్పాపురం పంచాయతీ పరిధిలోని చినకాకుమానులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నరసింహారావు వరి నారును చేలో వేయడానికి చానల్ దాటుకొంటూ అవతలి వైపునకు వెళ్లాడు. పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే సమయంలో నీటి ఉద్ధృతి పెరిగి కాలువ ఈదలేక కొట్టుకు పోయాడు. కుటుంబ సభ్యులు రాత్రి మొత్తం గాలించినా ఆచూకీ దొరక్కపోవడంతో శుక్రవారం అధికారులకు, పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో అప్పాపురం, చినకాకుమాను గ్రామాల మధ్య మృతదేహం లభ్యమైంది. వీఆర్వో ఆధ్వర్యంలో పోలీసులు పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ప్రజా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. రామాంజనేయులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇంటికి పెద్దదిక్కు చనిపోవడంతో కన్నీరుమున్నీరవుతున్నారు.

గ్రామస్తుల ఆందోళన

చినకాకుమాను వద్ద కనీసం కాలి నడక వంతెనైనా ఏర్పాటు చేయమని అనేక మార్లు వేడుకొన్నా అధికారులు పట్టించుకున్న దాఖలు లేవని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంతెన గురించి స్పష్టమైన అభిప్రాయం చెబితేనే మృతదేహాన్ని బయటకు తీస్తామని, లేకపోతే ఆందోళన చేపతామని చెప్పారు. అధికారులు సర్ది చెప్పి మృతదేహాన్ని చానల్‌లో నుంచి బయటకు తీశారు.



నరసింహారావు మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు (ఇన్‌సెట్‌లో) నరసింహారావు (ఫైల్)

అమరావతిలో పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు అనుమానాలు విడటంలేదు. గృహ నిర్మాణానికి బ్యాంక్ రుణాలు ఇచ్చినా తిరిగి చెల్లించడం ఎలా?.. తాము ఏమి పనులు చేసి బకాయిలు చెల్లించాలి?.. ఇల్లు ఎలా ఉండబోతోంది.. ఇంత ఖర్చు చేసి నిర్మించిన ఇళ్లు నాణ్యత లేకుంటే పరిస్థితి ఏమిటి?.. ఇళ్ల నిర్మాణ పనులు ఎప్పటికి మొదలు పెడతారు?.. ఎప్పటిలోగా అప్పగిస్తారు?.. నాణ్యతలేని ఇళ్లు వద్దు అనుకుంటే చెల్లించిన సొమ్ము తిరిగి ఇస్తారా?.. ఇలా అనేక అనుమానాలు దరఖాస్తుదారులను వెంటాడుతున్నాయి. దీనికి అధికారుల నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో అయోమయం కొనసాగుతోంది.



తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో జీ+త్రీ గృహాలకు దరఖాస్తులు ఇస్తున్న ఆశావహులు (ఫైల్)

జీ+త్రీ ఫ్లాట్లు..

అనుమానాలు ఫుల్లు!

తుళ్లూరు (తాడికొండ) : తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయం పరిధిలోని 27 రాజధాని గ్రామాల్లో నివేశన స్థలం, ఇళ్లు లేని నిరుపేదలకు జీ+త్రీ అపార్ట్‌మెంట్లలో స్థోమతను బట్టి సింగిల్ బెెడ్‌రూం, డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లు పొందేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజధాని గ్రామాల్లో 5,024 మందికి ఇళ్లు కట్టించేందుకు ఏపీటిడ్కో సంస్థకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. దరఖాస్తుదారులు పూర్తి సమాచారంతో పాటు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్‌లు, పాస్‌పోర్టు ఫొటో దరఖాస్తుతో పాటు సీఆర్డీఏ కార్యాలయంలో అందజేయాలి.

- రాజధాని గ్రామాల్లో 5,024 ఇళ్లు నిర్మించనున్న ఏపీటిడ్కో సంస్థ
- సీఆర్‌డీఏ కార్యాలయాలకు చేరిన 5,550 దరఖాస్తులు
- అప్పు ఏంటో?.. ఎలా కట్టాలో? అర్థంకాక అయోమయం
- స్పష్టత ఇవ్వని అధికారుల ప్రకటనలు


అమరావతి గృహాలకు చెందిన ప్లాన్ మ్యాప్

దరఖాస్తుల పరిశీలన ప్రారంభం

రాజధాని 27 గ్రామాల్లో కలిపి ఇళ్లు, నివేశన స్థలాలు లేని అర్హులు సుమారుగా 5,550 మంది ఈ నెల 7 నుంచి 17వ తేదీ వరకు సీఆర్‌డీఏ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించారు. ఈ దరఖాస్తులను శుక్ర, శనివారాల్లో పరిశీలించి ఈ నెల 21 నుంచి 23వ తేదీలో సీఆర్‌డీఏ కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాలను విడుదల చేయడం జరుగుతుందని సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు చెబుతున్నారు. ఇదే క్రమంలో అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ తుది జాబితాను ప్రకటించనున్నట్టు తెలిపారు.

మూడు రకాలుగా అమరావతి గృహాలు

మూడు రకాల ఇళ్లలో 300 (చదరపు అడుగులు) గృహానికి రూ.5.73 లక్షలు ఖర్చవుతుందని అధికారులు చెబుతున్నారు. దీనికిగానూ లబ్ధిదారుడి వాటా కింద రూ.500 చెల్లించాలని, బ్యాంక్ రుణం రూ.2 లక్షల 72 వేల 500 వస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3 లక్షలు ఉచితంగా గృహ నిర్మాణం కోసం ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మరో సింగిల్ బెడ్‌రూం ఫ్లాట్ 365 (చదరపు అడుగులు)గల గృహ నిర్మాణ వ్యయం రూ.6 లక్షల 60 వేలు అవుతుందని అధికారులు తెలిపారు. దీనికి లబ్ధిదారుడి వాటా రూ.50 వేలు ఉంటుందని రూ.3 లక్షల 10 వేలు బ్యాంక్ రుణం వస్తుందని అంటున్నారు. ఇదే క్రమంలో డబుల్ బెడ్ రూం ఫ్లాట్ 430 (చదరపు అడుగులు)గల గృహం రూ.7 లక్షల 43 వేలు నిర్మాణ వ్యయం అవుతుందని, దీనికి లబ్ధిదారుడి వాటా లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రెండు రకాల సింగిల్ బెడ్‌రూం ఫాట్లు, ఒక రకం డబుల్ బెడ్ రూం ఫ్లాట్‌ను ఏపీటిడ్కో రూపకల్పన చేసింది. దీనికిగానూ కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.1.50 లక్షలు లబ్ధిదారులకు ఇస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. మిగిలిన నిర్మాణ ఖర్చులు బ్యాంక్ నుంచి రుణంగా తీసుకొని కిస్తీల రూపంలో 5 నుంచి 25 ఏళ్లలోపు బకాయిలు తీర్చుకునేలా ఏపీటిడ్కో ఏర్పాట్లు చేస్తోంది.

దుర్గగుడిలో సామూహిక వరలక్ష్మి వ్రతం


వరలక్ష్మిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

ఇంద్రకీలాద్రి : శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ఇంద్రకీలాద్రిపై సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. మహా మండపంలో ఆరో అంతస్తులోని అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద ముత్తైదువులు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. ఆలయ ఈవో సూర్యకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు కె.సూర్యలత, సీహెచ్.సాంబసుశీలాదేవి వ్రతంలో పాల్గొన్నారు. రూ.1500 టికెటు కొనుగోలు చేసిన ఉభయదాతలతో పాటు 380 మంది ముత్తైదువులు వ్రతాన్ని జరిపారు. శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం కావడంతో ఇంద్రకీలాద్రిపై రద్దీ కనిపించింది. నూతన వధూవరులతో పాటు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఓపెన్ ఫోరంలో 6 దరఖాస్తులకు అనుమతి


ఓపెన్ ఫోరంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

విజయవాడ : ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 6 దరఖాస్తులకు ప్రాథమిక అనుమతి మంజూరు చేశారు. భవనాలు, లేఅవుట్లు దరఖాస్తులను అధికారులు స్వయంగా పరిశీలించి అన్ని నిబంధనలు పాటించిన వారికి అప్పటికప్పుడే ప్రాథమిక అనుమతి మంజూరు చేశారు. మొత్తం 9 దరఖాస్తులు రాగా నిబంధనలకు అనుగుణంగా ఉన్న 6 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసి, మరో 3 దరఖాస్తులకు అదనపు సమాచారం కోరారు. వీటిలో భవనాల అనుమతుల కోసం 4 దరఖాస్తులురాగా నిబంధనలకు అనుగుణంగా ఉన్న 3 దరఖాస్తులను ఆమోదించారు. ఒక దరఖాస్తుకు అదనపు సమాచారం కోరారు. రిలీజ్ ఆఫ్ మార్టిగేజ్ ఏరియా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం 3 దరఖాస్తులు రాగా నిబంధనలకు అనుగుణంగా ఉన్న 2 దరఖాస్తులను ఆమోదించి సర్టిఫికెట్లను జారీ చేశారు. ఒక దరఖాస్తుకు అదనపు సమాచారం కోరారు. ప్రొవిజినల్ లేఅవుట్ల అనుమతుల కోసం ఒక దరఖాస్తు రాగా అదనపు సమాచారం కోరారు. ప్లాట్ల డివిజన్ కోసం 1 దరఖాస్తు రాగా ఆమోదించారు. కార్యక్రమంలో ఏపీ సీఆర్‌డీఏ డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు, జాయింట్ డైరెక్టర్లు కె.ధనుంజయ్‌రెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

ఈ–దగా యాప్‌తో నూలు దిగుమతి

ఎన్‌హెచ్‌డీసీ కార్పొరేషన్ విజయవాడ చీఫ్ మేనేజర్ గణేష్

పెడన : నూలు కావాల్సిన చేనేత కార్మికులు, సొసైటీలు ఈ–దగా యాప్ ద్వారా నూలును దిగుమతి చేసుకునే వెలుసుబాటు ఉందని నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ (ఎన్‌హెచ్‌డీసీ) కార్పొరేషన్ విజయవాడ చీఫ్ మేనేజర్ గణేష్ తెలిపారు. స్థానిక మార్కండేయ సొసైటీలో జరిగిన సమావేశంలో గణేష్ మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ ద్వారా ఈ–దగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత చిరునామాను స్పష్టంగా నమోదు చేస్తే పార్శిల్ ద్వారా నూలు అందించడానికి వీలుంటుందన్నారు. నూలును కార్మికులకు సులభంగా అందించడానికి ఈ యాప్‌ను రూపొందించినట్లు వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి మందిరంగా యాగశాల!

- అధికారుల నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి
- ప్రాధాన్యత కోల్పోతున్న యాగశాల


హోమగుండంపై కూర్చున్న భక్తులు


హోమగుండం వద్ద విడిచిన చెప్పులు


యాగశాలలో దేవతా విగ్రహాలు ఉంచే ప్రదేశంలో భక్తుల విశ్రాంతి

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గమ్మ దర్శనానికి విచ్చేసే భక్తులకు సేద తీరేందుకు దేవస్థానం సరైన వసతులు కల్పించకపోవడంతో యాగశాలే విశ్రాంతి మందిరమవుతోంది. ఎంతో పవిత్రంగా ఉండాల్సిన యాగశాల ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అపవిత్రమవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. మహామండపం సమీపంలోని గోశాల వద్ద దేవస్థానం యాగశాల ఏర్పాటు చేసింది. ఈ యాగశాలలో దేవస్థానం తరుచూ హోమాలు, యాగాలు నిర్వహిస్తోంది. అయితే మిగిలిన కాలంలో యాగశాలను సరిగా పట్టించుకోకపోవడంతో భక్తులు తమ విశ్రాంతి మందిరంగా మార్చుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు 7 అంతస్తులు మెట్లు ఎక్కి అమ్మవారి దర్శనం పూర్తి చేసుకుని కిందకు దిగిన తర్వాత సరైన వసతి సదుపాయం లేదు. దీంతో మహా మండపం పక్కనే ఉన్న యాగశాలలోకి చేరి పిల్లాపాపలతో సేద తీరుతున్నారు. యాగశాలలో ఉత్సవ మూర్తులు, కలశ ప్రతిష్ట చేసే ప్రదేశంలో నిద్రపోతున్నారు. మరో వైపున హోమగుండాలపైనే కూర్చుంటూ, అక్కడే చెప్పులను విడిచి పెడుతున్నారు. సాధారణంగా యాగాలు, హోమాలు నిర్వహించే ప్రదేశంలోకి దేవస్థాన అర్చకులు మినహా ఇతరులను అనుమతించరు. అటువంటిది సాధారణ భక్తులు ఆ ప్రదేశంలోకి వెళ్లడమే కాకుండా అక్కడే చెప్పులు విప్పడం, సేద తీరడం చేస్తున్నారని, ఇటువంటి చర్యలను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

పెదకాకాని శివాలయానికి మహర్దశ




ఆలయానికి ఉత్తర భాగంలో రాహు కేతువు మండపం పనులు

- ఆలయ అభివృద్ధి పనులకు రూ. 2.78 కోట్ల మంజూరు
- మాస్టర్ ప్లాన్‌తో మారనున్న రూపురేఖలు
- శరవేగంగా పనులు

పెదకాకాని : జిల్లాలో ప్రసిద్ధ దేవాలయమైన పెద కాకాని శివాలయానికి మహర్దశ పట్టనుంది. ఆలయంలో అభివృద్ధి పనులు ఆ శాఖ అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఎదురుగా ఉన్న ప్రహరీ, ఫొటో స్టూడియో, ఉత్తర భాగంలో భవనం, పొంగలి షెడ్డు , ప్రసాదాల తయారీ గదుల్ని కూల్చి వేశారు. ప్రాంగణంలో విగ్రహాల్ని కూడా తొలగించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేసేందుకు రూ. 2.78 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు కూడా పిలిచారు. అధికారులు సూచించిన నిబంధనల ప్రకారం రూ. 2.40 కోట్లతో కాంట్రాక్టర్లు నెల రోజుల నుంచి పనులు కూడా చేస్తున్నారు. ఆలయ సహాయ కమిషనర్ దార్ల సుబ్బారావు, ట్రస్టు బోర్డు చైర్‌పర్సన్ పెద్ది రాధ, పాలకవర్గం సభ్యులు పర్యవేక్షిస్తున్నారు. నాలుగు నెలల్లో పూర్తవుతాయని కాంట్రాక్టర్లు తెలిపారు.

పనుల వివరాలు

- కోటి రూపాయల వ్యయంతో ఆలయానికి ఉత్తర భాగంలో రాహుకేతువుల మండపం, యాగశాల, నవ గ్రహాల మండపం, బుకింగ్ కౌంటర్ ఏర్పాటు
- భక్తులకు రోజూ అన్నదానం చేసేందుకు రూ. 51 లక్షలతో హాలు నిర్మాణం
- రూ. 60 లక్షలతో పొంగలి షెడ్డు, షాపింగ్ కాంప్లెక్స్, సీసీ డ్రెయిన్స్‌పై ఐరన్ ప్లేట్లు, పోటు ప్రసాదాల హాలు మరమ్మతులు, గోశాల నిర్మాణం, దక్షిణ వైపు ప్రహరీ గోడ నిర్మాణం
- శివాలయానికి ఎదురుగా ఉన్న దేవస్థానం స్థలంలో రూ. 67 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం

నకిలీ ఇంజినీర్లపై దర్యాప్తు చేయించండి

పొన్నూరు: పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగాల్లో నకిలీ డిప్లొమాలు, ఇంజినీరింగ్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై దర్యాప్తు జరిపించాలని పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పొన్నూరు మున్సిపల్ డీఈ పి.సాంబశివరావు చౌదరి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావుతో కలసి వెలగపూడి సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వినతి పత్రాన్ని అందజేశారు. గతంలో ఐఏఎస్ఈ డీమ్డ్ యూనివర్సిటీ, రాజస్థాన్.. వినాయక మిషన్, మద్రాసు నుంచి నకిలీ డిప్లొమాలు, ఇంజినీరింగ్ సర్టిఫికెట్లు పొంది పలువురు పబ్లిక్ హెల్త్, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాల్లో ఉద్యోగాలు పొందారన్నారు. వారంతా ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నారని, మరోసారి పదోన్నతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వారి విద్యార్హతలపై సీబీ సీఐడీ లేదా ఏసీబీతో దర్యాప్తు జరిపించాలని వినతి పత్రంలో కోరారు.

యువతి అదృశ్యంపై కుటుంబ సభ్యుల ఆందోళన

సత్తెనపల్లి : ఆకతాయితనంగా లెటర్ రాసి బంధువుల ఇంటికి వెళ్లి ఉంటుందని భావించిన కుటుంబ సభ్యులు యువతి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో నివసిస్తున్న రామిశెట్టి అజయ్ కుమార్, లక్ష్మిల కుమార్తె శ్రీలక్ష్మి బుధవారం అదృశ్యమైన విషయం తెలిసిందే. ఆమె తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల బంధువుల ఇళ్లకు సమాచారాన్ని చేర వేశారు. ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో తల్లీ, సోదరీమణులు ఆందోళన చెందుతూ ఆరా తీస్తున్నారు. మరో వైపు పట్టణ పోలీసులు శ్రీలక్ష్మి సమాచారం కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ప్రసార మాధ్యమాల్ని సైతం వినియోగిస్తున్నారు. అన్ని పోలీస్ స్టేషన్లకు ఫొటో పంపి సమాచారాన్ని సేకరిస్తున్నారు.

కీచకుడి హత్య


- వివాహితపై అత్యాచార యత్నం
- రోకలి బండతో కొట్టి చంపిన భర్త


హత్యకు గురైన కొవ్వూరి వెంకటస్వామి

మాచర్ల రూరల్ : వివాహితపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించిన కీచకుడ్ని ఆమె భర్త రోకలి బండతో కొట్టి హత్య చేసిన సంఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మాచర్ల మండలం గన్నవరం గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటస్వామి (45) అదే గ్రామానికి చెందిన దుర్గి దుర్గయ్య నివాస గృహంలోకి చొరబడి అతని భార్య నాసరమ్మపై లైంగిక వేధింపులకు పాల్పడే ప్రయత్నం చేశాడు. దీంతో ఆగ్రహించిన దుర్గయ్య అక్కడే ఉన్న రోకలిబండతో తలపై మోది తీవ్రంగా గాయపరిచాడు. వెంకటస్వామికి తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో దుర్గయ్య, నాసరమ్మలు సంఘటనా స్థలం నుంచి పరారయ్యారు. గ్రామస్తుల సమాచారం మేరకు రూరల్ సీఐ అనుముల శివశంకర్, ఎస్ఐ లోకేశ్వరరావులు రాత్రి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు వెంకటస్వామికి ఇద్దరు భార్యలు. ఇందులో ఒకరు చనిపోగా మరో భార్యగా వేరుగా ఉంటోంది. గతంలో వెంకటస్వామిపై నాసరమ్మ లైంగిక వేధింపుల కేసు పెట్టింది. మూడు నెలల కిందట రాజీ పడటంతో కేసు కొట్టి వేశారు. నిందితులైన దుర్గయ్య, నాసరమ్మలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు పోలీసులు తరలించారు.

వేర్వేరు కేసుల్లో ఇద్దరు దొంగల అరెస్టు

రూ. 10 లక్షల విలువైన సొత్తు, నగదు స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అర్బన్ ఎస్పీ విజయరావు తదితరులు (ఇన్‌సెట్‌లో) పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

గుంటూరు ఈస్ట్ : చోరీలు చేసి ప్రియురాలికి భారీ బహుమానాలు అందించే ఘరానా దొంగను పోలీసులు 36 గంటల్లోనే అరెస్టు చేశారు. మరో కేసులో మహిళను అరెస్టు చేసి ఇద్దరి నుంచి రూ. 10 లక్షల విలువైన సొత్తు, నగదు స్వాధీనం చేసుకున్నారు. సీసీఎస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో అర్బన్ ఎస్పీ సీహెచ్. విజయారావు, అడిషనల్ ఎస్పీ తిరుపాల్‌లు వివరాలు వెల్లడించారు. స్థానిక కృష్ణ మహల్ రోడ్డులోని బృందావన్ మడత మంచాల లాడ్జిలోని లాకరులో మిర్చి రైతు దాచినేని రామకృష్ణ దాచిన రూ.6,17,110 చోరీకి గురయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశారు. విశాఖపట్నానికి చెందిన కె.సంతోష్ కుమార్ చోరీ చేసినట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే అతడు ప్రియురాలి కోసం రూ. 1,70,000 విలువైన బంగారు ఆభరణాలు కొనుగోలు చేశాడు. మిగతా 5 లక్షల్ని పోలీసులు రికవరీ చేశారు. కొత్తపేటలోని ఓ ఇంట్లో కేబుల్ ఆపరేటర్ అని చెప్పి వెళ్లి రూ. 50 వేలు విలువైన సెల్‌ఫోన్ చోరీ చేసిన సంఘటనలోనూ నిందితుడిగా నిర్ధారించారు. అతడి నుంచి టీవీ, హోం థియేటర్, డీవీడీ రికవరీ చేశారు. అనాథ అయిన సంతోష్ కుమార్ హోటల్స్ పని చేస్తూ అన్ని ఊర్లు తిరుగుతుంటాడు. విశాఖపట్నంలో పరిచయమైన యువతితో తన తల్లిదండ్రులు దుబాయ్‌లో ఉంటారని, తనది సంపన్న కుటుంబం అనిచెప్పి ప్రేమలో పడవేశాడు. చోరీ సొత్తుతో బంగారు ఆభరణాలు, ఖరీదైన బట్టలు ఆమెకు కొని ఇచ్చాడు. సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి పోలీసులకు దొరక్కకుండా ఉండేలా జాగ్రత్త పడ్డాడు. అయితే, పోలీసులు అతని ప్రియురాలిని తమదైన శైలిలో విచారించి నిందితుడ్ని పట్టుకున్నారు.

- రామిరెడ్డితోటలో ఈనెల 6న కళ్లం హరితారాణి బెంగుళూరు నుంచి ఇంటికి తిరిగివచ్చి బ్యాగు ఇంటి ముందు పెట్టి బాత్‌రూమ్‌లోకి వెళ్లింది. తిరిగి వచ్చే సరికి కనిపించలేదు. ఈ కేసులో పరుచూరి నవీనను పోలీసులు నిందితురాలిగా గుర్తించారు. ఆమె నుంచి రూ. 3,90,000 విలువైన ఆభరణాల్ని స్వాధీనం చేసుకున్నారు.

బ్యాంకు కౌంటర్ వద్ద మహిళ నుంచి నగదు అపహరణ

అమరావతి : స్థానిక బ్యాంకు కౌంటర్ వద్ద మహిళ నుంచి గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు నగదు అపహరించిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గాజులపాలేనికి చెందిన చెందిన బత్తుల కోటమ్మ అమరావతిలోని ఆంధ్రాబ్యాంక్ నుంచి రూ. 50వేలు డ్రా చేసింది. కౌంటర్ వద్ద నగదు లెక్కిస్తుండగా అప్పటికే కాపు వేసిన ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఏమార్చి నగదును లాక్కోబోయారు. కోటమ్మ గట్టిగా పట్టుకోవడంతో రూ. 17వేలను మాత్రం ఎత్తుకు పోయారు. అమరావతి పోలీసులు కేసు నమోదు చేసి బ్యాంకులోని సీసీటీవీ పుటేజీ అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జ్వరంతో వ్యక్తి మృతి

ఇంజక్షన్ వల్లే మృతి చెందాడని బంధువుల ఆరోపణ


శ్రీనివాసరెడ్డి (ఫైల్)

కప్పలవారిపాలెం (పిట్టలవానిపాలెం) : జ్వరంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఖాజీపాలెం శివారు కప్పలవారిపాలెం గ్రామానికి చెందిన నంగ శ్రీనివాసరెడ్డి (45) నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. పెద్ద కుమారుడు అతడ్ని పిట్టలవానిపాలెంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి ఉదయం 8.30 గంటల సమయంలో తీసుకెళ్లాడు. గొంతులో కళ్లె అడ్డం పడుతుందని చెప్పడంతో సిబ్బంది ఇంజక్షన్ చేశారు. తర్వాత ఇంటికొచ్చేశాడు. తర్వాత నీరసంగా ఉందంటూ ఒక్కసారిగా కూలబడిపోయాడు. సమీపంలోని ఆర్య హెల్త్ సొసైటీ వైద్యశాలకు తీసుకెళ్లే సరికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు చెప్పారు. ఇంజక్షన్ వల్లే మృతి చెందాడని బంధువులు ఆరోపించారు.

ఆరోగ్య విస్తరణాధికారి చిందులు

శ్రీనివాసరెడ్డి మృతి విషయాన్ని చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు, ఆరోగ్య విస్తరణాధికారి వినయ్ కుమార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన గ్రామానికి వచ్చి విచారణ చేపట్టారు. జ్వరాల గురించి గ్రామస్తులు దృష్టికి తెచ్చారు. దీనిపై తనకు సంబంధం లేదని, కేవలం విచారణ చేయడానికి మాత్రమే వచ్చానంటూ వినయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కన్నా బయటే ఎక్కువ ఆదాయం వస్తుందంటూ చిందులు తొక్కారు. దీనిపై రోగులంటే ఇంతచులకనా అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయన కనీసం మృతదేహాన్ని చూడకుండా అక్కడ నుంచి తిరిగి వెళ్లిపోయారు.

మధ్యాహ్న భోజనంలో ముగిగిన గుడ్లు



సత్తెనపల్లి : పట్టణంలోని సుగాలీ కాలనీ మండల పరిషత్ ఆదర్శ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ముగిగిన కోడిగుడ్లను సరఫరా చేశారు. కాంట్రాక్టర్ పంపిన గుడ్లను ఏజెన్సీ నిర్వాహకులు ఉడికించగా అవి ముగిగి కంపు కొట్టాయి. విషయం తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ కేతావర్ పున్నయ్య నాయక్ గుడ్లను పరిశీలించారు. సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అభయమేదమ్మా..



వందలాది మంది అధికారులు.. పదుల సంఖ్యలో సీసీ కెమెరాలు.. నిత్యం పర్యవేక్షించే సెక్యూరిటీ నిఘా.. ఇంతమంది ఉన్నా దుర్గగుడి భద్రత ప్రశ్నార్థకంగా మారిందా..? అంటే అవుననే అనిపిస్తుంది. దుర్గగుడి వంటశాల నుంచి ఓ ప్రైవేట్ వివాహానికి వందమందికి సరిపడా భోజనం అక్రమంగా సరఫరా అయ్యింది. ఏ సెక్యూరిటీ అధికారి ఇదేంటని ప్రశ్నించకుండానే కొండ దాటింది. చివరికి సీసీ కెమెరాల్లో ఈ విషయం బయటపడింది. దీని వెనుక కథ ఎలా ఉన్నా.. ప్రస్తుతం భక్తుల భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఓ వంటశాలకే పటిష్ట నిఘా పెట్టలేని అధికారులు భక్తులను ఏం కాపాడతారనే అనుమానాలు కలుగుతున్నాయి.

- దుర్గగుడి అధికారులూ.. భద్రతపై దృష్టిపెట్టండి
- వంటశాలపైనే నిఘా లేదు.. భక్తుల మాటేంటి?
- సెక్యూరిటీ సిబ్బంది ఎంతవరకు పనిచేస్తున్నారు?
- మధ్యాహ్నం ఒంటిగంట తరువాత పరిస్థితి ఏంటి?

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : దుర్గగుడిపై నిఘా నేత్రాలు మసక బారుతున్నాయి. అమ్మ సన్నిధిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు దేవస్థానం భారీగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసినా అక్రమాలు ఏమాత్రం ఆగట్లేదు. ఎస్‌పీఎఫ్ సిబ్బంది, పోలీసులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది 24 గంటలూ విధులు నిర్వహిస్తుంటారు. ఏటా భద్రత ఏర్పాట్లకు దేవస్థాన అధికారులు రూ.కోట్లలో వెచ్చిస్తున్నారు. అయినా అంతా మొక్కుబడి తంతుగానే సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తుల నగలు, నగదు క్యూలైన్‌లో చోరీకి గురవుతున్నా అడ్డుకట్ట వేయలేని పరిస్థితి. తాజాగా అమ్మవారి నివేదనలు తయారుచేసే వంటశాలలో బయట ఓ వివాహ వేడుకకు వంటలు సిద్ధంచేసి పంపిన ఘటన చర్చనీయాంశమైంది. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అనేక వ్యవహారాల్లో దేవస్థాన సిబ్బందితో సెక్యూరిటీ మిలాకత్ కావడం వల్లే ఇలా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

క్యూలైన్‌లో తనిఖీలు నిల్

అమ్మవారి దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ప్రతి భక్తుడినీ మెటల్ డిటెక్టర్ ద్వారానే క్యూలైన్‌లోకి అనుమతిస్తారు. ఆ భక్తుడి వెంట తెచ్చుకునే సామగ్రిని హ్యాండ్ డిటెక్టర్‌తో తనిఖీ చేయాలి. అయితే, కేవలం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ మాత్రమే క్యూలైన్‌లో తనిఖీలు చేస్తారు. ఆ తరువాత సెక్యూరిటీ సిబ్బంది కనిపించరు. ఎక్స్ సర్వీస్‌మెన్ నిర్వహించే ఈ విధులకు తగినంత మంది సిబ్బందిని నియమించడంలో అలయ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. గతంలో అమ్మవారి ఆలయానికి వచ్చేందుకు నాలుగైదు మార్గాలు ఉండగా, ప్రస్తుతం మహామండపం మీదుగానే రాకపోకలు సాగించాల్సి ఉంది. అయినా సరే.. దేవస్థాన అధికారులు తనిఖీల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థంకాని పరిస్థితి.

నిత్యం చోరీలే..

భక్తులు అమ్మవారిని దర్శించుకోకుండానే నిలువు దోపిడీ సమర్పించుకోవాల్సి వస్తోంది. భక్తులు తమ నగదు, నగలను హ్యాండ్‌బ్యాగ్‌లలో భద్రపరుచుకున్నా వాటిని చాకచక్యంగా చోరీకి పాల్పడే ముఠాలు ఆలయ ప్రాంగణంలో తిరుగుతున్నా అటు పోలీసులు గానీ, ఇటు సెక్యూరిటీ సిబ్బంది గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. శుక్రవారం, పండుగ రోజుల్లో పర్సులు, నగదు చోరీలు జరుగుతూనే ఉన్నాయి.

సీసీ కెమెరాలు ఉన్నా.. ఉపయోగం సున్నా..

ఆలయంలో మొత్తం 70 సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిని నిరంతరం పర్యవేక్షించాల్సిన సిబ్బంది అలసత్వంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 20 మంది హోంగార్డులు, మరో 80 మంది ప్రైవేట్ సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్నారు. అయితే, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిలో అనేక మందిని పలు విభాగాల్లో పనుల కోసం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.




హంసలదీవి సాగరతీరం శుక్రవారం సాయంత్రం సినీసంద్రమై
ఇటీవల విడుదలైన 'జయ జానకి నాయక' చిత్ర విజయోత్సవం ఇక
వైభవంగా నిర్వహించారు. దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత వి
రెడ్డి పర్యవేక్షణలో చిత్రం విజయోత్సవ సంబరాలను అభిమానుల
జరిపారు. హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ పాల్గొని తనదైనశైలిలో డైలాగు
రినీ ఆకట్టుకున్నారు. హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అ
ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నటుడు జగప
భరితంగా ప్రసగింస్తూ ప్రేమ కంటే పరువే ముఖ్య
డైలాగ్‌కు అభిమానులు చప్పట్ల వర్షం కురిపించారు
నటించిన వాణీవిశ్వనాథ్, తరుణ్ అరోరా, నంద
సుబ్రహ్మణ్యం, భరణి ఈ వేడుకలో పాల్గొన్నార
యూనిట్‌కు అభిమానులు పూలవర్షంతో స్వాగతం ప
సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కలెక్టర్ లక్ష్మ
త్రిపాఠి.. నటుల పేర్లుతో ప్రత్యేకం
జ్ఞాపికలను వారికి

– కోడూ

అభివాదం చేస్తున్న హీరో బెల్లంకొండ శ్రీను

ఛాయాచిత్రాలే



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం

భవానీపురం (విజయవాడ ప
నాలుగా నిలుస్తాయని శాసన
అన్నారు. ఫొటోగ్రాఫర్లు తావ
సాయంతో భద్రపరిస్తే వారి
చెప్పారు. ఏపీ ఫొటోగ్రఫీ అక
న్నారు. ఏపీ ఫొటోగ్రఫీ అకాడ
తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జర
గించారు. భవిష్యత్‌లో తెలుగ

శాసనసభ ఉప స

రావాలని ఆకాంక్షించారు. నర
మాట్లాడుతూ ఛాయాచిత్రాలు
వారమన్నారు. ప్రస్తుతం ఫొట
కుందని చెప్పారు. కళాశాలల్లో
ప్రవేశపెడితే యువత ఉపాధి
రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి
డుతూ కాలప్రవాహాన్ని కొన్ని
చిత్రాలేనన్నారు. అకాడమి ప్ర
అకాడమీ గురించి వివరించా

ఎగసిపడింది.
క్కడ అంగరంగ
ర్యాల రవీంద్ర
కేరింతల మధ్య
లు చెప్పి అంద
ందచందాలతో
తిబాబు ఉద్వేగ
మంటూ చెప్పిన
. ఈ సినిమాలో
, జయప్రకాష్,
. తొలుత చిత్ర
లికారు. శాసన
్మీకాంతం, ఎస్పీ
ంగా ముద్రించిన
కి అందించారు.
ారు (అవనిగడ్డ)

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం. పక్కన బోయపాటి శ్రీను, బుద్ధప్రసాద్, బెల్లంకొండ శ్రీను





వాణీ విశ్వనాథ్



నటుడు భరణి



స్మైలీ.. సెల్ఫీ..

వైభవంగా వేడుక



అభిమానులకు జగపతిబాబు అభివాదం

భవితకు శాసనాలు

శ్చిమ) : ఛాయాచిత్రాలే భావితరాలకు శాస
సభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్
ు తీసిన ఛాయాచిత్రాలను అకాడమి
తరువాత వచ్చేవారికి ఉపయోగపడతాయని
ాడమికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుంద
డమీ స్వర్ణోత్సవాల సందర్భంగా శుక్రవారం
గిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసం
ు ఛాయాచిత్రకారులకు పద్మశ్రీ అవార్డు

భాపతి మండలి బుద్ధప్రసాద్


సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు
లేకపోతే వెయ్యేళ్లు వెనుకబడి ఉండే
ోగ్రఫీ ఎంతో ప్రాముఖ్యత సంతరించు
్క, యూనివర్శిటీల్లో ఫొటోగ్రఫీ ఓ కోర్సుగా
కి దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్
సమితి సీఈవో విజయభాస్కర్ మాట్లా
క్షణాలపాటు శాశ్వతం చేసేది ఛాయా
ధాన కార్యదర్శి తమ్మా శ్రీనివాసరెడ్డి
ు.



అవార్డు గ్రహీతలతో బుద్ధప్రసాద్, గోకరాజు గంగరాజు తదితరులు

అవార్డుల ప్రదానం

ఈ సందర్భంగా అకాడమీ కోశాధికారి రావూరి విజ్ఞానశర్మకు 'హానరరీ ఫెలో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమి అవార్డు–2017'ను, పద్మశ్రీ టి.కాశీనాథ్ మెమోరియల్ అవార్డును ఐపీసీ ఫౌండర్ డాక్టర్ ఓపీ శర్మకు, దత్తా కోప్‌కార్ మెమోరియల్ అవార్డును ఏపీఏ వైస్ ప్రెసిడెంట్ ఎం.రవీంద్రనాథ్‌కు, డాక్టర్ భగవాన్‌దాస్ మెమోరియల్ అవార్డును కె.విశ్వేందర్‌రెడ్డికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాలక్ష్మి గ్రూప్ చైర్మన్ వై.హరిశ్చంద్రప్రసాద్, సీసీవీఏ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, అకాడమీ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం



ఆనంద యోగం



ఉచిత శిక్షణ శిబిరంలో యోగాసాధన

- దశాబ్దాలుగా ఉచిత యోగా శిక్షణ
- ఇప్పటివరకు 20వేల మందికి..
- ప్రత్యేకంగా నిలుస్తున్న నరసరావుపేటలోని శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం

నరసరావుపేట ఈస్ట్ : యోగా.. ఇప్పుడు ప్రపంచదేశాల్లో ఈ మాట మార్మోగిపోతోంది. ఆరోగ్యమంతమైన జీవనానికి ఇది చక్కటి మార్గం. ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న యోగాను దశాబ్దాలుగా ఉచితంగా నేర్పిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని శ్రీపట్టాభిరామస్వామి వారి దేవాలయంలో ఈ యోగాభ్యాసం జరుగుతోంది. ఎనిమిదేళ్ల నుంచి 80 సంవత్సరాల వరకూ అందరూ ఇక్కడ యోగా ఉచితంగా నేర్చుకుంటున్నారు. మంగళగిరి కేంద్రంగా యోగాచార్యులు ఆతుకూరి వెంకటేశ్వర యోగ గురూజీ ఆధ్వర్యంలో 1944లో ఇది ఏర్పాటైంది. నరసరావుపేటలో ఇప్పటివరకు 136 శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఒక్కో శిక్షణా శిబిరం 28 రోజుల పాటు జరుగుతుంది. ఈ శిబిరంలో 42 రకాల ఆసనాలు, ప్రాణాయామం, యోగ ముద్రలు, ఆరోగ్య సూత్రాలు, ఆధ్యాత్మిక ఉపదేశాలు ఇస్తారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి ఇక్కడ నేర్పించే యోగా ద్వారా ఉపశమనం కూడా లభించింది.

ఇక్కడ నేర్పించేవి..

ఉచిత యోగా శిక్షణలో యోగసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయి. శరీరం సమస్థితిలో ఉంటూ మనసు చెప్పిన అంశాన్ని తూచా తప్పకుండా పాటించేలా వివిధ రకాల ఆసనాలు నేర్పుతారు. ఈ ఆసనాల ద్వారా శారీరక రుగ్మతలను రూపుమాపే అవకాశం ఉంది. కంటిచూపు, థైరాయిడ్ లోపం, షుగర్ వ్యాధి, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి తదితర దీర్ఘకాలిక రోగాలను సైతం యోగసనాల ద్వారా నయం చేసుకోవచ్చు. ఒత్తిడిని తట్టుకునే శక్తితో పాటు దాదాపు 60 రకాల వ్యాధుల నుంచి విముక్తి పొందే అవకాశం ఉంది. ఇప్పటివరకు దాదాపు 20వేల మందికిపైగా ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందారు.

ప్రతి సమస్యకు యోగాతో పరిష్కారం

మంగళగిరి యోగ కేంద్రంలో ఆవాస యోగ శిక్షణ తీసుకుని పట్టణంలోని కేంద్రాన్ని నిర్వహిస్తున్న కూనిశెట్టి వెంకటజనార్ధన గురూజీ ఎందరికో మార్గదర్శకంగా నిలిచారు. ఇక్కడి 14వ బ్యాచ్ సమయంలో తన భార్యను శిబిరంలో చేర్పించేందుకు వచ్చిన గురూజీ యోగా పట్ల ఆసక్తితో శిక్షణ తీసుకుని, 26వ బ్యాచ్ నాటికి తానే యోగా గురువై.. 110కి పైగా ఉచిత శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఉత్తమమైన జీవనానికి యోగ సాధన అత్యుత్తమ మార్గమని ఆయన చెబుతారు. శిబిరానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమస్యను తన దృష్టికి తీసుకు వస్తారని, శిబిరం ముగిసే నాటికి దాని నుంచి విముక్తి పొందుతారని ఆయన పేర్కొన్నారు. – కూనిశెట్టి వెంకటజనార్ధన్ గురూజీ

AUTO MOBILE

VEHICLE FOR SALE

■మీ పాత కార్లు అమ్మాలన్నా/కొనాలన్నా 2006 పైన మీరు ఊహించిన రేట్లు మీ ఇంటి వద్దే వ్యాల్యు కట్టబడును. జన్యూన్ బై అండ్ సేల్. 81431 62989, 94911 94589 [G-609896]

EDUCATION

■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597341]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్సిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-380]

■డిగ్రీ Fail అయిన వారికి One Sitting కలదు. One Sitting X, Inter, Degree(All), PG (All), MBA, MCA, B.Li.Sc, M.Li.Sc, M.Tech, Diploma. Ph: 81797 41678 [G-609587]

■**Inter/ Degree One Sitting Direct** 10th, BE, B.Tech, MCA, MBA, B.Ed, M.Ed, BA, B.Com, Diploma & PG. Cont: 97004 86485 [G-597296]

■**Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 8184804474, 9573886603. [P-73]

COMPUTER

HOME TUTIONS

■మీ ఇంటి వద్దనే ట్యూషన్ చెప్పబడును. KG-10th(STATE/CBSE/ICSE) Inter (MPC/BiPC) NEET,IIT-JEE, BTech, Spoken English✆9290 9290 65 [G-597400]

SPOKEN ENGLISH

■ఇంగ్లీషు 50, రోజులు 50 గజ్లలో, మాట్లాడు, రేపటి నుండి 5రోజులు, ఫ్రీ క్లాసులకు హాజరు కండి, 50 Boxes of Spoken English 7/1, అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029 [G-284]

REALESTATE

FLAT FOR SALE

■రూ.17లక్షలకేరాజధాని పరిధి గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్స్, 12 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. ✆9110371855 [G-597347]

LAND FOR SALE

■రాజుపాలెం మండలం, బలిజేపల్లి గ్రామ శివారులో సాగర్ కాల్వ ప్రక్కన 1ఎకరం మాగాణి భూమి అమ్మకానికి కలదు. నో బ్రోకర్స్. 76750 56245 [G-604420]

పొలము అమ్మబడును

■ప్రకాశంజిల్లా, పెద్దారవీడుదగ్గర, 20 ఎకరాలు పొలం - కరెంటు, బోరు, ఫెన్సింగ్ మరియు క్లియర్ టైటిల్‌తో ఉన్నది అమ్మబడును. వివరాలకు సంప్ర॥ ✆ 97048 54047 [O-595422]

PLOT FOR SALE

■గుంటూరు కార్పోరేషన్‌పరిధిలో గోరంట్ల అమరావతి మెయిన్‌రోడ్డుదగ్గరగా 900చ॥గ॥ స్థలం అమ్మకంగాని/డెవలప్‌మెంట్‌గానిఇవ్వబడును. &200చ.గ.స్థలంఅమ్మబడును✆8142355107 [G-597286]

■ఫ్లాష్! ఫ్లాష్! ఫ్లాష్! కేవలం 3లక్షలకే 150చ॥గ॥ ప్లాట్లు నర్సరావుపేట-కోటప్పకొండ హైవేను ఆనుకొని (33అ తారురోడ్డు, సిమెంట్ డ్రైన్లు, ఎలక్ట్రిసిటి మొ॥ సౌకర్యాలతో) 9703456081 [G-304]

■గుంటూరు పొన్నూరు రోడ్ పాతగుంటూరు బుడంపాడు బైపాస్ పెట్రోల్ బంకు దగ్గరలో గాని ప్లాట్లు, పొలాలు తక్కువ ధరలో అమ్మదలచిన /కొనదలచిన సంప్ర॥ 98669 62215 [G-285]

■రాజధానికి ముఖ ద్వారమైన అమరావతికి దగ్గరలో ఔటర్‌రింగ్‌రోడ్‌ప్రక్కన చ.గ. రూ8500 (LPNO.7)&చగరూ9000(LP NO.30) CRDA ప్లాట్లుబ్యాంకులోనుతో కలవు✆91107 38183 [G-597384]

■కాటూరి మెడికల్ కాలేజి ఎదురు, గుంటూరు ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర 2009లో పంచాయితీ అప్రూవల్ పొందిన 133చ॥గ॥ ప్లాట్లు 2లక్షలకే & 200చ॥గ॥ ప్లాట్లు 3లక్షలకే. 9492553405 [G-328]

■చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km, NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/ వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-597394]

■కృష్ణాజిల్లా అమరావతి దగ్గర కంచికచర్ల సమీపంలో చ॥గ॥ రూ. 2000 నుండి పూర్తి డెవలప్‌మెంట్‌తో ప్లాట్లు అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 8143225588 [B-884173]

TO-LET COMMERCIAL

■గుంటూరువారితోట 6వలైనులో మెయిన్‌రోడ్ ప్రక్కనేఉన్న బిల్డింగ్‌లో1వఫ్లోర్1000SFT అన్ని సౌకర్యలతోఅద్దెకుకలదు.డాక్టర్స్,క్లీనిక్ ల్యాబ్‌కు అనుకూలం ✆9491084749, 8919971039 [G-597333]

RENT

■INDIVIDUAL HOUSE FOR Rent 11000 Deluxe 2 BHK for family 1650 sft 24 hrs water amaravati road near Hindu Pharmacy college Con: 9885943399 [C-617239]

SERVICES

ASTROLOGY

■ముఖం చూచి జ్యోతిష్యంచెప్పబడును. ప్రేమ,పెళ్ళి, ఉద్యోగం,వ్యవసాయం ఎటువంటి సమస్యలకైన పరిష్కారం గ్యారెంటిగా చూపబడును. ఓంకారం కొండ దేవతలజ్యోతిష్యాలయం,గుంటూరు✆7330848744 [G-597381]

BUSINESS OFFER

■https://www.sundaykart.com/Franchise start Franchisee in your area with zero fee & minimum investment. Ph: 8885690333, 8885769333 [G-609583]

■పెట్టుబడి పెట్టుకోగల్గి కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ ఉన్నట్లయితే ప్రాజెక్ట్ వర్క్ ద్వారా ప్రతినెలా అధిక ఆదాయం సంపాదించే అవకాశం. కరిముల్లా, CPT. 84668 91691, 76619 26184 [G-609588]

క్రొవ్వొత్తుల తయారీ

■శ్రీ క్యాండిల్స్ తెనాలి క్రొవ్వొత్తుల తయారీ ద్వారా రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. అచ్చు మైనం అమ్మబడును. తయారు చేసిన క్యాండిల్స్ కొనబడును. 93904 04483, 73827 49492 [G-609703]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-597370]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 9908818688 [B-513]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6184]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

■Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE

ఆయుర్వేదం

■దాంపత్య సమస్యా?వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కి ప్రత్యేకం. 88858 08066. [H-693384]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14248]

WANTED

■విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు 5.00 pm- 9.30 pm వరకు పార్ట్‌టైమ్‌తో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 97039 95405, 74162 23111 [G-617252]

■గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు యువతీ, యువకులు, గృహిణులు, రిటైర్డ్ అయినవారు మరియు ఔత్సాహికులు కావలెను.జీతం:10వేలు ✆7981213624 [G-617301]

■ల్యాబ్ టెక్నీషియన్స్ (DMLT or B.Sc MLT) కావలెను. శ్రీ సిద్దార్ధ హాస్పిటల్, ఓల్డ్ క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూరు ✆9440128453 [G-597350]

■**Wanted Lady Teachers to teach 2nd** class and English teacher for 6th-10th class. Cont: Sri Sai Chaitanya School, NGO Colony, GNT ✆9848896048 [G-597451]

■గుంటూరులోని ప్రముఖ కాలేజి నందు పని చేయుటకు Male Asst Hostel incharges కావలెను. Salary మరియు Food And Accomidation కల్పించబడును. Temparares గా 6 Months work చేయుటకు interest ఉన్నవాళ్ళు కూడా సంప్రదించగలరు. Cell: 9494915576. Call Between: 9AM to 6PM [G-863]

■Wanted Male Computer Operator to work at Guntur with good Telugu Typing and M.S Office Knowledge is must intrested can attend for interview on 19th and 20th at 10.30am address: Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell No: 89784 80429 [G-859]

■Wanted Male Video grapher to work at Guntur. Address: Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell No: 89784 80429 [G-860]

■Bus Drivers మరియు Tata ACE Drivers కావలెను. Licence కలిగి ఉండవలెను. Address: Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell No: 9248722282 [G-861]

■Office Boys మరియు Plumbers, Carpenters మరియు Electricians కావలెను. Address: Master Minds, 3/11, Brodipeta, Guntur. Cell No: 9248733349 [G-862]

■ప్రఖ్యాత డెంటల్ హాస్పిటల్‌లో పనిచేయుటకు BDS డాక్టర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి. Call: 9963294807, 9966108455 [G-609586]

■ఎగ్జిక్యూటివ్స్ కావలెను. **Paytm e** KYC అకౌంట్స్ open చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను✆9000934857, 8639373105 [G-597315]

■రేణుక హాస్పటల్ గాంధి బొమ్మ ఎదురు కొరిటిపాడు గుంటూరులో పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్, శాంపిల్ కలెక్షన్ బాయ్స్, నర్సింగ్ స్టాఫ్, మార్కెటింగ్ఎగ్జిక్యూటివ్స్‌కావలెను.9701490546 [G-94]

■ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597421]

■**NMR** రిసార్ట్స్ & డెవలపర్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ స్టాఫ్ M/F కావలెను. అ:8thఆపైనా, మంచి జీతం సంప్ర✆8977334757, 9640015088 [G-597422]

■ప్రముఖ ఆరోగ్య కేంద్రమునకు లేడి ల్యాబ్ టెక్నీషియన్, ANM నర్సు కావలెను. అనుభవం లేకున్నా పర్వాలేదు. మంచి జీతం, స్తంభాలగరువు. గుంటూరు. 98497 03335 [G-597386]

■ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్ 2నెలల కోర్సులు ఉచిత భోజన వసతి. అర్హత:10th ఆపైన వయస్సు: 18-30 సం॥. 81422 82564, 93934 80149 [G-611917]

■హెవి లైసెన్స్ ఉండి 2లేక 3సం॥లు అనుభవం గల లారీ డ్రైవర్లు కావలెను. సంప్రదించగలరు. 7659028880 [G-597387]

■తెనాలిలో పనిచేయుటకు సెక్యూరిటిగార్డ్స్ కావలెను.8గం॥డ్యూటీ,12గం॥డ్యూటీ వసతి భోజనం +ఆకర్షణీయమైన జీతం. Cont: శ్రీచంద్ర సెక్యూరిటీ సర్వీస్, తెనాలి. 9618485329, 8978904279 [G-597297]

■గుంటూరులోపనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. జీతం : 10,000/- (12గం॥లకి)అదనంగాPF+ESI కలదు సంప్రదించగలరు.✆9391787444 [G-597390]

■**10th,** ఇంటర్, డిగ్రీ,**BTech** చదివి ఖాళీగా ఉంటున్నవారికిఆఫీసులు,షోరూమ్‌లు,షాపింగ్ మాల్స్,LTDకంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్‌కలవు. ఓన్లీ ఆఫీస్‌వర్క్✆9502620535 [G-597392]

■**C-ZONE** నందు కో-ఆర్డినేటర్స్ కావ లెను. అ:డిగ్రీ, PG. Male P/F వ:23- 28సం॥ ఆకర్షణీయమైన జీతం+ కమీషన్. సంప్ర॥ సమయం:9AM-5PM.GNT✆8179406898 [G-597418]

■వెంటనే కావలెను. GTS కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో రిసెప్షనిస్ట్-10, కం॥ఆపరేటర్స్ -15, అకౌంటెంట్స్-10,ఇన్‌ఛార్జెస్-20,కలెక్షన్‌బాయ్స్-30, సేల్స్ఎగ్జిక్యూటివ్స్-10.అ:7th-PG.Ph:9703308277 [G-597396]

■ప్రముఖ ఐరన్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం గల లేడిఅకౌంటెంట్స్,లేడీకాషియర్స్,మార్కెటింగ్ యువకులు,కారు డ్రైవర్లు, 207 డ్రైవర్లు అర్జెంటుగా కావలెను. Cont:నల్లపాడురోడ్డు, గుంటూరు. 81254 52525 [G-597299]

■స్థానిక లక్ష్మీపురం మాంటిస్సోరి స్కూలు నందు పనిచేయుటకు ఆయాలు, ట్యూషన్ టీచర్స్ కావలెను. సంప్ర: 81214 00100 [G-1059]

■**Wanted teachers to teach Hindi** V to X (part time / full time). Cont: GKR high school, Pattabhipuram, 1st line, Guntur.✆9493765964 [G-597346]

■అర్జంటుగా కావలెను. **PVT** కంపెనీలలో కం.ఆపరేటర్స్,సూ.వైజర్స్,అకౌంటెంట్స్,కలెక్షన్,రిసెప్షనిస్ట్,టెలీకాలర్స్,ఎగ్జిక్యూటివ్స్,ఇన్‌ఛార్జెస్,ITIహెల్పర్స్,అ:7-PG✆7993976590 [G-597398]

■E-KYCలు సేకరించుటకు జిల్లాలోని అన్ని మండలాల్లో మండలాల వారిగా సిబ్బంది కావలెను. సంప్ర॥ 9494566270, 8106392021 [G-617253]

■రైల్వే, ఆర్మీ, నేవీ, ఎర్‌ఫోర్స్, **CRPF, BSF,** సివిల్, APSP, ITBP కై స్త్రీ/పు, శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ, ఫ్రీరూం, బో॥, జిమ్, వెంటనే ఫోన్ చే॥ తేజ అకాడమి. 9704544197 [W-596567]

■కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■తుమ్మలపాలెం పెప్సీ కంపెనీకి సివిల్/ Ex. ఆర్మీ (M) గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + PF + ESI+ ఇయర్లీ బోనస్‌కలవు. (26 రోజులకు) 8 గం॥ డ్యూటీ, సివిల్ గార్డ్‌నకు 10th పాస్, H: 5'.6", 25-35 సం॥. గుంటూరు నుండి ఫ్రీ రవాణా, ఇంటర్వ్యూ: 23వ తేదీ ఉ॥ 9 గం॥లకు పెప్సీ కంపెనీలో ✆ 80080 22446, 94917 26674 [B-1765]

■**Wanted Sales Executives, Accontants &** Receptionists to work for M/s. Uma Estates, Besides NRI Medical College, Mangalagiri, Int: 24-8-17 Thu. ✆ 799 799 7192/93/91 [B-599233]

■నిరుద్యోగ యువతీ/ యువకులకు ఉపాధి అవకాశం. మా కంపెనీలో పార్ట్/ ఫుల్ టైంగా వర్క్ చేయుటకు ఇంటర్/ డిగ్రీ పూర్తి చేసిన 20 సం॥లు పైబడిన వారు సంప్ర: 85558 02714 [L-598151]

■గుంటూరులో పేరొందిన కంపెనీలో పార్ట్/ ఫుల్ టైంగా వర్క్‌చేస్తూ నెలకు 10 వేలు సంపాదించుకొనే అవకాశం. 20 సం॥లు పైబడిన (స్త్రీ/పు) లు వెంటనే సంప్ర: 94937 32266 [L-598152]

■ఫీజులేదు. **Hyd.**లో ప్రముఖ కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్,సూ॥వై॥ కా॥.ఆకర్షణీయమైనజీతం. రూం +భో॥ఫ్రీ. ESI, PF. సంప్ర:సాయి సంధ్య సర్వీస్, H: 5-271/1, బాలానగర్.Hyd. 9100748953. [H-618934]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ గుంటూరు సిటీ : 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ రీజనల్ సెంటర్స్ : తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 97018 34262 ✤ పిడుగురాళ్ల - 9010001840 ✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704 ✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9505507638 ✤ మంగళగిరి - 99122 20356

దళిత ద్రోహి ఆదిని అరెస్ట్ చేయాలి

- వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బండారు డిమాండ్
- మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై మండిపడుతున్న దళితులు
- పలుచోట్ల నిరసన కార్యక్రమాలు



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



చిలకలూరిపేట సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు, నాయకులు

ఆనందపేట (గుంటూరు) :

మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్టు చేసి దళిత జాతి మనోభావాలను కాపాడాలని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బండారు సాయిబాబు డిమాండ్ చేశారు. దళితులను కించపర్చేలా ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యానించటాన్ని ఖండిస్తూ వైఎస్సార్ సీపీ దళిత విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక లాడ్జి సెంటర్ లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి, వినతిపత్రం అందజేశారు. అనంతరం సాయిబాబు మాట్లాడుతూ దళిత జాతిని కించపరిచిన ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులను చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. వైఎస్సార్ సీపీ నుంచి గెలిచి మంత్రి పదవి కోసం టీడీపీలోకి వెళ్లిన నీచమైన సంస్కృతి ఆదినారాయణరెడ్డిదని విమర్శించారు. దళితులకు మోసం చేయటం రాదని, మాట మీద నిలబడటమే వారికి తెలుసునని ఆయన స్పష్టం చేశారు.

దళితులను కించపర్చేలా సాక్షాత్తూ ముఖ్యమంత్రే మాట్లాడుతున్నాడని, మంత్రిమండలి కూడా అదే బాటలో పయనిస్తోందని ఎద్దేవా చేశారు. టీడీపీని భూస్థాపితం చేసేందుకు దళితులు కంకణం కట్టుకుని ఉన్నారన్నారు. దళితులను కించపర్చేలా వ్యాఖ్యలు చేస్తే వైఎస్సార్ సీపీ దళిత విభాగం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మంత్రి ఆదినారాయణరెడ్డి గుంటూరులో తిరగనివ్వబోమని స్పష్టం చేశారు. పార్టీ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ ఓసీల ఓట్ల కోసం దళితులను కించపరిచేలా మాట్లాడితే చూస్తూ ఉరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ మాబు, కొత్త చిన్నప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని అరెస్ట్ చేయాలి

వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ల డిమాండ్

చిలకలూరిపేట టౌన్ : రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితుల జీవన విధానంపై మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేసి వారి మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించినా ఇప్పటి వరకు సీఎం చంద్రబాబు స్పందించపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సందర్భాల్లో పూటకో వేషం వేసి ఓట్ల కోసం దళితవాడల్లో తిరిగిన టీడీపీ నాయకులు, గద్దెనెక్కాక దళితులు అపరిశుభ్ర వ్యక్తుల్లా, అంటరానివారిలా, చదువులేని వాళ్లలా కనిపించడం శోచనీయమన్నారు. ఆదినారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న శాఖకు ఒక ఐఏఎస్ అధికారి దళితుడన్న విషయాన్ని ఆయన గుర్తించుకోవాలని సూచించారు. మంత్రికి దమ్మ్ముంటే ఇక నుంచి అగ్రవర్ణ ఓట్లతోనే గెలవాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు పుల్లగూర కల్పన, సాతులూరి దేవికుమారి, దారా అరుణకుమారి, బాణావతు బాల కోటి నాయక్, వీరయ్య, ఎస్సీ సెల్ నాయకులు అడపా రవి, కోటి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు మంత్రి క్షమాపణ చెప్పాలి..

నందివెలుగులో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



నందివెలుగులో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన అనంతరం నినాదాలు చేస్తున్న యువకులు

నందివెలుగు (తెనాలి) : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెరికల కాంతారావు డిమాండ్ చేశారు. రూరల్ మండలం నందివెలుగు గ్రామంలోని దళితవాడలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితులకు మంత్రి క్షమాపణ చెప్పకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దళితులపై మంత్రి వ్యాఖ్యలు ఆయన అహంభావాన్ని సూచిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరెల దుర్గాప్రసాద్, యువజన విభాగం మండల కన్వీనర్ వేముల మహేష్, పార్టీ నాయకులు కాళహస్తి భవానీ, బెజ్జం ప్రకాష్, ప్రసాద్, చల్లా కోటి, మంగ చిట్టిబాబు, రవీంద్ర, యడ్రపాటి ప్రశాంత్, వెంకటేశ్వరరావు, తలతోటి రవి, మధుసూదనరెడ్డి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

దళిత బహుజన రీసోర్స్ సెంటర్ జిల్లా అధ్యక్షుడు చిన్నప్ప డిమాండ్

సత్తెనపల్లి : దళితులను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ జిల్లా అధ్యక్షుడు మల్లెల చిన్నప్ప డిమాండ్ చేశారు. సత్తెనపల్లి మండలం వెన్నాదేవి ఎస్సీ కాలనీలో డీబీఆర్సీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం గుజ్జర్లపూడి ఇన్నయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్నప్ప మాట్లాడుతూ దళితులు శుభ్రంగా ఉండరు, చదవకపోయినా సూపరింటెండెంట్ అవుతారు, తరాలు మారినా దళితుల్లో మార్పు రాదు, రాజ్యాంగంలో పదేళ్లు మాత్రమే రిజర్వేషన్ కల్పించారు, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా వారిలో మార్పులేదు అంటూ ఈ నెల 15న మంత్రి ఆదినారాయణరెడ్డి దళిత, గిరిజన కులాలను అవమానకరంగా మాట్లాడారన్నారు.

తక్షణమే ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఎవరూ అలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులను చులకనగా మాట్లాడటం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు అవుతుందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో అంబేడ్కర్‌వాదులు దావల ప్రేమ్‌కుమార్, భట్లూరి కోటేశ్వరరావు గుజ్జర్లపూడి శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

వంట ఏజెన్సీ నిర్వాహకులకు గ్యాస్ పంపిణీకి చర్యలు

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చిట్టిబాబు



మాట్లాడుతున్న జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చిట్టిబాబు

రేపల్లె రూరల్ : మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవసరమైన గ్యాస్ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఈ. చిట్టిబాబు చెప్పారు. స్థానిక గ్యాస్ కంపెనీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా 3,368 పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన గ్యాస్ అవసరమైన వారు ఆయా గ్యాస్ కంపెనీ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు. గతంలో పొందిన 5 కిలోల బండ స్థానంలో 14.2 కిలోల సిలిండర్‌కు మార్చుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందుకుగాను తగిన డిపాజిట్‌ను చెల్లించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు, అంగన్‌వాడీ కేంద్రాలకు, వసతి గృహాలకు పంపిణీ చేసే బియ్యం బస్తాలపై సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వారి లోగో తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆయా కేంద్రాలలో బియ్యం బస్తాలుంటే వాటిని లోగోలతో కూడిన బస్తాల్లోకి మార్చుకోవాలని సూచించారు. తహసీల్దార్ ఎస్వీ రమణకుమారి, ఎంపీపీ కారుమూరు జ్యోతి, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ సేల్స్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ జరగదని తేల్చి చెప్పిన కేంద్ర ప్రకటనపై హర్షం

సత్తెనపల్లి : ఎస్సీ వర్గీకరణ జరగదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పిన ప్రకటనపై మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోదా జాన్‌పాల్ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. సత్తెనపల్లిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత 20 సంవత్సరాలు పైబడి ఎమ్మార్పీఎస్ పేరిట తమ సోదరులు వర్గీకరణ ఉద్యమాలు చేస్తున్న క్రమంలో ఎస్సీలకు సంబంధించిన బడ్జెట్, అభివృద్ధి పథకాల గురించి ఏనాడూ మాట్లాడని ఎమ్మార్పీఎస్ నాయకులకు ఇక చెక్ పెట్టే దిశగా కేంద్రం ప్రస్తుత రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా వర్గీకరణ చేయడం జరగదని తేల్చి చెప్పిందన్నారు. ఇకనైనా రెండు దశాబ్దాలకు పైబడి దూరంగా ఉన్న రాజ్యాధికారం వైపు సోదరులు పయనించాలని విజ్ఞప్తి చేశారు. దళిత ఓటు బ్యాంకు కోసం అగ్రకుల రాజకీయ పార్టీలు మాల, మాదిగలను పావులుగా వాడుకుంటున్నారని, ఇకనైనా గ్రహించి 'నా జాతి పాలితులు కాదు, పాలకులుగా ఉండాలి' అన్న అంబేడ్కర్ కలలను నిజం చేయాలన్నారు. ఈ సమావేశంలో కొర్రపాటి వెంకయ్య, రమేష్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

Portal Updates:
www.sakshieducation.com
➔ ANU: LL.B. (3 & 5 Years) April 2017 Regular Exam Results
➔ Executive PG Programme in Management 2018 at IIM Bangalore
➔ IBPS PO/MT 2017 Prelims Material, Online Practice Tests

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
గుంటూరు | శనివారం | ఆగస్టు | 19 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా–సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో 'డేన్ డేవిడ్ పురస్కారం' ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము–కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పామ్ డీ ఓర్' పురస్కారాన్ని 'ది స్క్వేర్' చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని 'మంకోలా ప్యాలెస్' అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ – రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్విడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి 'సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ–2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు


1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫి అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం



The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.



BANK
POs, Clerks
Special
English Language

1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination
4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful

34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

మణిపాల్‌లో నూతన విభాగం ప్రారంభం



తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని మణిపాల్ హాస్పిటల్‌లో శుక్రవారం ఎమర్జెన్సీ, డేకేర్ యూనిట్ ప్రారంభమైంది. అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాస్ హాజరై నూతన విభాగాన్ని ఆరంభించారు. ఈ విభాగంలో అత్యాధునిక పరికరాలు, అత్యవసర ప్రొసీజర్స్‌కు చిన్న ఆపరేషన్ థియేటర్‌తో 12 పడకలు ఉన్నాయి. డేకేర్ ప్రొసీజర్స్‌కు 9 పడకలు, ఎండోస్కోపీ, కొలనుస్కోపీ, బ్రోన్‌కోస్కోపీ మొదలైన ప్రొసీజర్స్ సరిపోయే ఎండోస్కోపీ సూట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమర్జెన్సీ, ట్రామాకేర్ సౌకర్యాల అవసరాలను సరియైన సమయంలో గుర్తించి ఏర్పాటు చేసిన మణిపాల్ హాస్పిటల్స్ వారిని అభినందిస్తున్నానని తెలిపారు. స్పీకర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ అత్యవసర కేసులలో సడలని ఏకాగ్రత, ఉన్నతమైన వైద్యరక్షణ, సత్వర చర్యలు అవసరమవుతాయని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్ విజయవాడ యూనిట్ హెడ్ డాక్టర్ కంటిపూడి సుధాకర్ మాట్లాడుతూ మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ, గుంటూరు నగర వాసులకు అత్యుత్తమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రామా, ఎమర్జెన్సీ ఇన్‌చార్జి డాక్టర్ శ్రీనివాసన్, చీఫ్ ఆఫ్ క్లినికల్ సర్వీసెస్ డాక్టర్ మనోజ్‌కుమార్, పలువురు ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులతో కలిసి పోరాటం

అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు అజయ్‌కుమార్



రేపల్లె రూరల్ : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి, అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు జంగాల అజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం అగ్రిగోల్డ్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మార్చిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని హామీనిచ్చి నేటి వరకు సమస్యను పరిష్కరించకపోవటం శోచనీయమన్నారు. న్యాయం కోసం బాధితులతో కలిసి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి అనంతపురంలోని హిందూపురం వరకు చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఈ నెల 28న రేపల్లె పట్టణానికి చేరుకుంటుందని తెలిపారు. ఏరియా కార్యదర్శి జి.బాలాజీ, పట్టణ కార్యదర్శి కన్నెగంటి రమేష్‌బాబు, అగ్రిగోల్డ్ ఏజెంట్స్ కమిటీ నాయకులు బి.దేవీవరప్రసాద్, మోహిద్దీన్, గోపిరాజు పాల్గొన్నారు.

అదనంగా భూసేకరణకు సన్నాహాలు..



ఎయిర్‌పోర్టు విస్తరణ భూములు

- విమానాశ్రయ విస్తరణకు మరో 200 ఎకరాలు
- మార్కెట్లో ప్రస్తుత ధర ఎకరం రూ.50 లక్షల నుంచి 75 లక్షలు
- 'ల్యాండ్ పూలింగ్' నేపథ్యంలో ఎకరం రూ.1.25 కోట్ల నుంచి రూ.1.40 కోట్ల వరకు కొనుగోలు చేస్తున్న కార్పొరేట్ శక్తులు

గన్నవరం :

అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణలో భాగంగా రైతుల నుంచి మరో 200 ఎకరాల భూములను సేకరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఎయిర్ పోర్టు భవిష్యత్తు అవసరాలతో పాటు రన్‌వే విస్తరణ వల్ల ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద ప్లాట్లు, గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అదనంగా భూసమీకరణ చేయనున్నారు. రెండు దశల్లో ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ ప్రమాణాలతో విస్తరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేసరపల్లి, అజ్జంపూడి, బుద్దవరం, దావాజిగూడెం, చిన్నఆవుటపల్లి. పెద్దఆవుటపల్లి గ్రామాల్లో సుమారు 690 ఎకరాలు సేకరించింది. ఈ విస్తరణ వల్ల దావాజిగూడెం, బుద్దవరం, రాజీవ్‌నగర్‌కాలనీ పరిధిలో సుమారు 200 వరకు ఇళ్లు పోతున్నాయి. దీనికి సంబంధించి సర్వే నిర్వహించిన అధికారులు సుమారు 450 కుటుంబాలకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద గృహాలు, ప్లాట్లు కేటాయించాలని గుర్తించారు. ఈ మేరకు చిన్నఆవుటపల్లి గ్రామ పరిధిలో 50 ఎకరాల భూమిని కూడా సేకరించారు. అయితే నిర్వాసిత కుటుంబాల సంఖ్య పెరుగుతుండడంతో సదరు భూమి సరిపోదనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వం సేకరించిన భూములు గ్రామానికి దూరంగా ఏలూరు కాల్వ పక్కనే ఉండడంతో అక్కడికి వెళ్లేందుకు నిర్వాసితులు అంగీకరించడం లేదు. వీరితో పాటు అల్లాపురం, దావాజిగూడెం గ్రామాల పరిధిలో రన్‌వే విస్తరణలో పోతున్న రియల్ ఎస్టేట్ వెంచర్లలోని సుమారు 170 మందికి చెందిన ప్లాట్లు పోతున్నాయి. ల్యాండ్ పూలింగ్‌లో రాజధాని ప్రాంతంలో ప్లాట్లు తీసుకునేందుకు నిరాకరించిన ప్లాట్ల యాజమానులు ఎయిర్‌పోర్టు పరిసరాల్లోనే స్థలానికి బదులు స్థలం కేటాయించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు కూడా వీరికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో స్థలాలు కేటాయించేందుకు, నిర్వాసితులకు గృహ నిర్మాణానికి అదనపు భూసేకరణ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ యంత్రాంగం ఉంది. దీనికి తోడు ఎయిర్ పోర్టులో కార్గో అవసరాల నిమిత్తం అదనంగా భూమి సేకరించాలనే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి.

ఆ మూడు గ్రామాల మధ్యే

మండల కేంద్రమైన గన్నవరానికి సమీపంలో ఉండే విధంగా అల్లాపురం, దావాజిగూడెం, బుద్దవరం గ్రామాల మధ్య 200 ఎకరాలను సేకరించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. గతంలో చేపట్టిన ల్యాండ్ పూలింగ్ పద్ధతిలోనే ఈ గ్రామాల్లోని రైతుల నుంచి భూములను సేకరించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అదనపు భూసేకరణ గురించి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోయినప్పటికి ఆ దిశగా ప్రయత్నాలు మాత్రం ప్రారంభించారు. త్వరలో ఆర్డీవో నేతృత్వంలో అధికారుల కమిటీ సదరు భూములను గుర్తించనున్నట్లు సమాచారం. అయితే ఆయా గ్రామాల్లోని రైతులు కూడా భూసమీకరణ పద్ధతిలో భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా ఈ గ్రామాల్లో భూముల ధరలు ఎకరం రూ. 50 లక్షల నుంచి 75 లక్షల వరకు ఉన్నాయి. ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో రాజధాని ప్రాంతంలో ప్లాట్లు తీసుకునే వారు ఎయిర్ పోర్టు సేకరణ భూములను రూ. 1.25 కోట్లు నుంచి రూ. 1.40 కోట్లు వరకు కొనుగోలు చేస్తున్నారు. దీనితో కొన్ని కార్పొరేట్ శక్తులు రంగంలోకి దిగి అయా గ్రామాల్లో రైతుల నుంచి తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించాయి. అయితే అదనపు భూసమీకరణపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

స్థలానికి బదులు స్థలం కేటాయించాలి

ఎయిర్ పోర్టు విస్తరణలో అల్లాపురం గ్రామ పరిధిలోని తన ప్లాట్ పోతుంది. ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో కేటాయించే అతితక్కువ విస్తీర్ణంతో కూడిన ప్లాట్ గృహ నిర్మాణానికి ఏమాత్రం సరిపోదు. అందుకే స్థలానికి బదులు అదే ప్రాంతంలో స్థలం కేటాయించాలని కోరుతున్నాం.

– రావులపాటి రాఘవరావు, ప్లాట్ యాజమాని

ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది

అదనంగా భూములను సేకరించే విషయం ఉన్నతాధికారుల పరిధిలో ఉంది. ఇంకా తమకు శాఖ పరమైన ఆదేశాలేమి రాలేదు. ఆర్డీవో సూచనల మేరకు భూసమీకరణ ప్రక్రియ అనేది జరుగుతుంది.

–ముత్యాల శ్రీనివాస్, ఇన్‌చార్జి తహసీల్దార్

డయాలసిస్ విభాగం ఆరంభం

ఆస్పత్రి అభివృద్ధిపై అధికారులతో మంత్రి కామినేని సమీక్ష



డయాలసిస్ యూనిట్ ప్రారంభించి రోగులతో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

గుంటూరు మెడికల్ : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ వైద్య విభాగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ రోగులకు పెన్షన్ రూ.2,500 ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. డయాలసిస్ వైద్య విభాగంలో 19 మెషిన్లతో కార్పొరేట్ తరహాలో వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు.

ఆస్పత్రి అభివృద్ధిపై చర్చ..

తొలుత ఆస్పత్రి సూపరింటెండెంట్ చాంబర్‌లో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో మంత్రి డాక్టర్ కామినేని సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆస్పత్రి అభివృద్ధి కోసం గతేడాది రూ.4 కోట్లు ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకున్న విషయంపై సభ్యులు ప్రస్తావించగా ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడి నిధులు త్వరగా వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్పత్రిలో నర్సింగ్ సిబ్బంది కొరతపై త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మంది స్టాఫ్‌నర్సుల నియామకాలకు అనుమతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఎంసీహెచ్ వార్డు నిర్మాణ పనులు ప్రారంభంలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు మీడియా ప్రశ్నించగా సమాధానం చెప్పలేక దాటవేశారు. త్వరలోనే టైమ్ బాండ్ పదోన్నతులు వైద్యులకు ఇస్తున్నట్లు ప్రకటించారు. మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయించుకున్న వారిని మంత్రి కామినేని పరామర్శించారు. మోకీళ్ల ఆపరేషన్లకు నిధులు మంజూరు చేసినందుకు, లేటరల్ ఎంట్రీ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగాలు ఇచ్చినందుకు పలువురు వైద్యులు, వైద్యుల సంఘం నేతలు, ఆస్పత్రి అధికారులు మంత్రి కామినేని శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. డీఎంఈ డాక్టర్ సుబ్బారావు, అకడమిక్ డీఎంఈ డాక్టర్ బాబ్జి, గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు, సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ లక్ష్మీపతి, జాయింట్ కలెక్టర్–2 ముంగా వెంకటేశ్వరావు, ఏపీమెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రాజారావు, హెచ్‌డీఎస్ కో చైర్మన్ చుక్కా ఏసురత్నం, సభ్యులు డాక్టర్ బాబురావు, డాక్టర్ మురళీబాబురావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల సెస్సు బకాయి రూ. 200 కోట్లు

ప్రభుత్వ గ్రంథాలయాల రాష్ట్ర సంచాలకురాలు పార్వతి

సత్తెనపల్లి :

రాష్ట్రంలో గ్రంథాలయాల సెస్సు బకాయిలు రూ.200 కోట్లు ఉన్నాయని ప్రభుత్వ గ్రంథాలయాల సంచాలకులు పి.పార్వతి చెప్పారు. శుక్రవారం గుంటూరు జిల్లా సత్తెనపల్లి వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. కార్పొరేషన్‌లు, పురపాలక సంఘాలు, స్థానిక సంస్థల నుంచి 8 శాతం సెస్సు రూపేణా గ్రంథాలయాలకు జమ కావాల్సి ఉందన్నారు. ఈ సెస్సు రూ. కోట్లలో బకాయిలు పడటం వల్లన గ్రంథాలయాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని తెలిపారు. గుంటూరు కార్పొరేషన్ నుంచి రూ.16 కోట్లు, జిల్లాలోని పురపాలక సంఘాలు, స్థానిక సంస్థల నుంచి మరో రూ.6 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు.


త్వరలో విజయవాడలో హ్యూమన్ గ్రంథాలయాలు..

హ్యూమన్ గ్రంథాలయాలు ఇప్పటి వరకు మెట్రోపాలిటిన్ సిటీల్లో మాత్రమే ఉన్నాయని, త్వరలో విజయవాడలో ఏర్పాటు చేయనున్నామన్నారు. అంతేగాక రాష్ట్రంలోని 13 జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో హ్యూమన్ గ్రంథాలయాలకు ఒక వింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నవంబర్ 14 నుంచి 21 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగనున్నాయన్నారు. ఈ సారి పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామని చెప్పారు. ఎక్కువ మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటే ఆ పాఠశాలలను ఎంపిక చేసి మొదటి మూడు స్థానాలు దక్కించుకున్న పాఠశాలలకు రూ. 50 వేలు, రూ.25 వేలు, రూ. 15 వేలు విలువ చేసే పుస్తకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో మొత్తం 2,300 గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. విద్యార్థి దశలో పిల్లలు టీవీలకు, సెల్‌ఫోన్‌లకు ఆకర్షితులై చిన్న తనంలోనే బీపీ, షుగర్, ఉబకాయం వంటి వాటి బారిన పడుతున్నారన్నారు. వారికి పాఠశాలలో, సెలవుల్లో గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని తెలిపారు.



మాట్లాడుతున్న పి.పార్వతి

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉపగ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root	k	r	l	i	z	a	r	d	z
hike	r	n	e	k	c	i	h	c	g
nail	e	d	q	a	h	i	z	z	n
lizard	k	a	x	e	s	z	k	d	o
donkey	c	x	m	e	c	t	n	o	y
crayon	a	s	s	k	a	o	a	n	a
chicken	r	r	u	i	n	o	i	k	r
cracker	c	e	w	h	w	r	l	e	c
	k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి




ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

అంకెలు కలపండి.. రంగులు వేయండి



కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.




అన్‌సర్వే సెటిల్ విలేజీలపై కసరత్తు

- గుంటూరు జిల్లాలో 20681.43 ఎకరాల గుర్తింపు
- విలేజి ప్లాన్, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను సర్వే చేస్తున్న అధికారులు
- డిసెంబరు నాటికి పూర్తి చేసే దిశగా ప్రణాళిక
- గుంటూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా 10 గ్రామాల్లో డిజిటల్ సర్వే

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ప్రయోగాత్మంగా సర్వేకు సంబంధించిన రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలోని ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయంలో ఏడీ కెజియా కుమారి ఆధ్వర్యంలో డిజిటల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలోని ప్రతి సర్వే నంబరుకు సంబంధించిన ఫీల్డ్ మ్యాపులు, డిజిటల్ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతారు. తాజాగా 'మీ భూమి మీకోసం'కు సంబంధించి వెబ్ ల్యాండ్‌లో 10(1), 1బి ఉన్నట్లే, అన్‌లైన్‌లో విలేజి మ్యాపు లభించడం దీని ప్రత్యేకత.

సాక్షి, అమరావతి బ్యూరో:

గుంటూరు జిల్లాలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న అన్‌సర్వే విలేజీలపై అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికే గ్రామాల్లో భూములు సాగు చేసుకుంటున్న పలువురు రైతులు కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ పలుసార్లు న్యాయం చేయాలని వేడుకున్నారు. 1975 సంవత్సరం నుంచి ఈ సమస్య పెండింగ్‌లోనే ఉంది. భూములు సాగు చేసుకొంటున్న రైతులకు హక్కులు లేకపోవడంతో, పంట రుణాలతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే వీలు లేకపోవడంతో, అక్కడ సాగు చేసుకుంటున్న లబ్ధిదారులు పలు ఇబ్బందులు పడ్డారు.ఈ నేపథ్యంలో ఈ సర్వేను ఎలాగైనా పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న భూమి వివరాలు, అనుభవదారులు వంటివి గుర్తించనున్నారు. దీనిద్వారా గుర్తించిన లబ్ధిదారులకు ప్రభుత్వం హక్కు పత్రాలను ఇచ్చే యోచనలో ఉన్నట్టు సమాచారం. జిల్లాలో పది గ్రామాల్లో అన్ సెటిల్డ్ సర్వే భూములు దాదాపు 20,681.43 ఎకరాలుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో నూజెండ్ల మండలం కొండ్రపోలులో 2,304.06 ఎకరాలు, అచ్చంపేట మండలం కొంగటివారిపాలెంలో 1385.16 ఎకరాలు, నూజెండ్ల మండలంలోని నూజెండ్ల పల్లె, అగ్రహారంలలో 344.9 ఎకరాలు, కారంపూడి మండలంలోని సింగరుట్ల అగ్రహారం 3699.00 ఎకరాలు, నూజెండ్ల మండలం తిమ్మాపురంలో 1834 ఎకరాలు, బొల్లాపల్లి మండలంలోని గుమ్మనంపాడులో 5,966 ఎకరాలు, ఈపూరు మండలం అంగలూరులో 1260 ఎకరాలు, నూజెండ్ల మండలం వి.అప్పాపురం 2071 ఎకరాలు, నరసరావుపేట మండలం లింగంగుంట్లలో 1817.23 ఎకరాలు అన్ సర్వే భూములు ఉన్నట్టు అధికారులు తెలిపారు.


డిజిటలైజేషన్ ప్రక్రియలో నిమగ్నమైన రెవెన్యూ ఉద్యోగి

ప్రయోగాత్మకంగా డిజిటలైజేషన్

రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ఇంకా ఈ ప్రక్రియ అందుబాటులోకి రాలేదు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో దీనికి ప్రత్యేకంగా విభాగం ఏర్పాటు చేశారు. వీరు గ్రామంలోని ప్రతి సర్వే నంబరుకు సంబంధించిన ఫీల్డ్ మ్యాపులు ,డిజిటల్ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతారు. గ్రామంలో ఏదైనా సర్వే నంబరుకు సంబంధించి ఫీల్డ్ మ్యాపు లభించకపోతే దానిని రీ కన్‌స్ట్రక్షన్ చేసి, అప్‌డేట్ చేస్తున్నారు. ఈ డిజిటలైజేషన్ పూర్తయితే సరిహద్దు వివరాలతో పాటు, పొలాల్లో రాళ్లు తీసి వేసిన వెంటనే గుర్తించే అవకాశం ఉంది. దీని ద్వారా కొంతవరకు సర్వే సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.జిల్లాలో ఆన్‌లైన్‌లో విలేజ్ మ్యాప్‌లు డిజిటలైజేషన్ ఇప్పటికే పది గ్రామాల్లో పూర్తి చేశారు. గింజుపల్లి, పొనుగుపాడు కండ్రిక, రెంటపాళ్ళ, పెద్ద అగ్రహారం, చిన్న అగ్రహారం, పలుదేవర్లపాడు, కంతేరు, మడుగు కండ్రిక, జూపాడు, ఉట్టిపాడు, పెదమద్దూరు, నరుకుళ్ళపాడు గ్రామాలు ఉన్నాయి.

సర్వే రికార్డులు డిజిటలైజేషన్

జిల్లాలో అన్ని సర్వే రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో 10 గ్రామాలకు సంబంధించి సర్వే రికార్డులను డిజిటలైజేషన్ చేసి అన్‌లైన్‌లో ఉంచేందుకు సిద్ధం చేశాం. విలేజి మ్యాపులతో పాటు, అన్నిఫీల్డ్ మ్యాపులు అన్‌లైన్ అందబాటులో ఉంచేందుకు సర్వే సిబ్బంది కసరత్తు చేస్తున్నారు.

– క్రితికా శుక్లా, జాయింట్ కలెక్టర్

సనాతన ధర్మం విలువలు కాపాడుకోవాలి


గో-సంజీవి-ఆవులు-ఎడ్లు - సుళ్ళు- పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి మాణిక్యాలరావు

విజయవాడ కల్చరల్ : భారతీయ సనాతన ధర్మం విలువలు కాపాడుకోవాలని దేవాదాయ శాఖామంత్రి పైడికొండ మాణిక్యాలరావు వివరించారు. రైతునేస్తం పబ్లికేషన్స్ సంస్థ డాక్టర్ ములగలేటి శివరామ్ రచించిన గోసం-జీవిని, ఆవులు-ఎడ్లు-సుళ్ళు పుస్తకాల ఆవిష్కరణ సభ హోటల్ శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించింది. పుస్తకాలను ఆవిష్కరించిన మంత్రి మాట్లాడుతూ నేటి యువత ఆధునిక సౌకర్యాలు, అలవాట్లు, ఇతర సంప్రదాయాల వైపు మొగ్గుచూపుతోందని ఆది దేశానికి, వ్యక్తులకు క్షేమకరం కాదన్నారు. ప్రభుత్వ పరంగా ప్రతి దేవాలయంలో గోశాలలు నిర్వహిస్తున్నామని. ప్రతి చిన్న దేవాలయంలోకూడా ఆవులను పోషించే కార్యక్రమం చేపట్టామన్నారు. సామాజిక, ఆధ్యాత్మికవేత్త సత్యవాణి మాట్లాడుతూ గోవు పరమ పూజ్యనీయమైదని వివరించారు. గోవు ప్రాధాన్యత యువతకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇస్కాన్ ప్రతినిధి కీర్తిరాజ్‌దాస్ మాట్లాడుతూ ఇస్కాన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా గోశాలలు, నిర్వహిస్తున్నామన్నారు. పుస్తక రచయిత డాక్టర్ ములగలేటి శివరాం దంపతులను మంత్రి ఘనంగా సత్కరించారు. ఉదయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు, గోఅభిమానులు, పశువైద్యులు అతిథులుగా ఒంగోలు జాతి పశుపోషకుల సమావేశం-ఒంగోలు జాతి అభివృద్ధిపై సదస్సును నిర్వహించారు.

ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషి

మంత్రి మాణిక్యాలరావు


సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్యాలరావు

భవానీపురం(విజయవాడ) : ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ బలపడే విధంగా కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. సూర్యారావుపేటలోని భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమిత్ షా పర్యటించిన ప్రతి రాష్ట్రంలో బీజేపీ అఖండ విజయం సాధించిం దన్నారు. అదే స్ఫూర్తితో ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో జరుగనున్న అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలన్నారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అమిత్ షా నగరానికి వస్తున్న సందర్భంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధనరెడ్డి మాట్లాడుతూ వేలాదిమంది యువకులతో గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ వరకు బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలకాలని కోరారు. సమావేశంలో సంఘటన కార్యదర్శి జి.రవీంద్రరాజు, యువ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు రమేష్‌నాయుడు, ప్రధాన కార్యదర్శులు దయాకర్ రెడ్డి, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కొనే సత్తా మనకు లేదు

అభిప్రాయం వెల్లడించిన పలువురు ఇంజినీరింగ్ నిపుణులు


వర్క్‌షాపులో మాట్లాడుతున్న ఇంజనీరింగ్ నిపుణుడు డాక్టర్ శీవల్స కొలధయార్

విజయవాడ : విపత్తులను ఎదుర్కొనే సత్తా భారతీయ నగరాలకు లేదని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం అమృత యూనివర్శిటీ, ఏపీపీఆర్‌డీఏ సంయుక్తంగా ఏర్పాటుచేసిన అర్బన్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ ఆటోమేషన్ అండ్ సస్టెయిన బిలిటీ వర్క్‌షాపులో అర్బన్ ఇంజినీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో నిష్ణాతులు ప్రసంగించారు. విపత్తుల నిర్వహణ, రవాణా గ్రీన్ కవర్, సస్టెయినబిలిటీ, కన్‌స్ట్రక్షన్, డిజైన్ రంగాల్లో భారతీయ నగరాలు ఎదుర్కొంటున్న సవాళ్లను వర్క్‌షాపులో చర్చించారు. సివిల్ ఇంజనీరింగ్ నిపుణుడు డాక్టర్ శ్రీవల్స కొలాధయార్ మాట్లాడుతూ భారతీయ నగరాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద విపత్తులలో వరదలు, భూకంపాలు ఉన్నాయన్నారు. ప్రమాదం చాలా ఎక్కువగా ఉన్నప్పటికి ఎదుర్కొనేందుకు దేశం సిద్ధంగా లేదన్నారు. భారతీయ నగరాల్లో విపత్తు పునరుద్ధరణపరంగా 10కు 4 రేటింగ్ మాత్రమే ఉందన్నారు. నగర ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం కచ్చితంగా ఉండడంతో పాటు, అన్ని వర్గాల ప్రజలు ఈ విపత్తులను తగ్గించేందుకు అత్యుత్తమ మార్గాలను తమ ప్రణాళికలో జోడించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పరిశ్రమ నిష్ణాతులు, విద్యావేత్తలు, సివిల్ ఇంజినీరింగ్ నిపుణులైనటువంటి డాక్టర్ స్పైరోస్ సౌకాంతాస్-పూర్వ ప్రొఫెసర్, ఏథెన్స్ యూనివర్సిటీ, గ్రీస్, ప్రీకాస్ట్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో ప్రపంచ ప్రసిద్ధ కన్సల్టెంట్ భాను గెజ్జల, ఫౌండర్ అండ్ ఎండీ, బిమ్‌గ్రా ఎఫ్ఎక్స్, స్వాతి పుచ్చలపల్లి , ఫౌండర్ డైరెక్టర్ టేర్రా విరిడిస్‌తో పాటు అమృత యూనివర్శిటీలో సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అనిల్‌కుమార్ శర్మ, డాక్టర్ రాహుల్ టీఎం, డాక్టర్ ఎ.శివసేన రెడ్డి పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్ల పరిశీలన



ఇంద్రకీలాద్రి(విజయవాడ) : సెప్టెంబర్ 21వ తేదీ నుంచి ఇంద్రకీలాద్రిపై ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్ల గురించి శుక్రవారం దేవస్థాన ఇంజినీరింగ్ విభాగం అధికారులు, పోలీసు అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జాయింట్ సీపీ రమణకుమార్, డీసీపీ క్రాంతిరాణా టాటా, వెస్ట్ ఏసీపీ రామకృష్ణ, వన్‌టౌన్ సీఐ కాశీ విశ్వనాథ్‌లతో పాటు దుర్గగుడి ఈఈ భాస్కర్ ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్ల గురించి చర్చించారు.

ముగిసిన సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో

లబ్బీపేట(విజయవాడ) : ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన సేంద్రియ నర్సరీ ఎక్స్‌పో శుక్రవారం ముగిసింది. ఈ ఎక్స్‌పోలో సేంద్రియ పంటల సాగు, నర్సరీ మొక్కలకు సంబంధించి 140 స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు. సేంద్రియ పంటలసాగుకు అవసరమైన యంత్రపరికరాలకు సంబంధించిన స్టాల్స్‌ను ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శనను మంగళవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రారంభించగా, గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలపై అవగాహన

రాష్ట్రంలో ఉద్యాన పంటలను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక రైతులను ఇక్కడకు తీసుకువచ్చి వాటిపై అవగాహన కలిగించారు. ఇలా రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులను ఉద్యానశాఖ ఆధ్వర్యంలో తీసుకు వచ్చారు.వారికి వివిధ రకాల పంటలను సాగుచేయడం ఎలా, వాటి ద్వారా లభించే ఆదాయం. ఇతర అంశాలపై అవగాహన కలిగించారు.

ఆకట్టుకున్న స్టాల్స్

సేంద్రియ నర్సరీ ఎక్స్‌పోలో కడియం, బెంగళూరు ప్రాంతాల నుంచి వచ్చిన నర్సరీ యాజమాన్యాలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆకట్టుకున్నారు. వాటిలో విభిన్న రకాల గులాబీలతో పాటు ఇంటి అలంకరణ మొక్కలను కొనుగోలు చేసేందుకు నగర ప్రజలు అమితాసక్తి చూపారు. ఈ ప్రదర్శనను నాలుగు రోజుల పాటు ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి పర్యవేక్షించగా, కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. ఎక్స్‌పోలో ఉత్తమ ప్రదర్శనలకు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

ఎలుకల నివారణతోనే దిగుబడులు

- అధికాహారోత్పత్తి నష్టానికి ఎలుకలూ కారణమే
- జిల్లాలో ఎలుకలు చేసే నష్టం 10 నుంచి 40 శాతం వరకు...

రేపల్లె రూరల్/వట్టిచెరుకూరు : ప్రపంచ దేశాలలో ఎలుకలతో 3.3 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలకు నష్టం వాటిల్లుతున్నదని, ఒక్క భారతదేశంలోనే ఎలుకల తాకిడికి సుమారు 50 లక్షల టన్నుల ఆహారధాన్యాల నష్టం వాటిల్లుతున్నదని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తున్నారు. జిల్లాలో ఎలుకలు చేసే నష్టం 10 నుంచి 40 శాతం వరకు ఉన్నట్లు అధికారులు అంచనాలు వేస్తున్నారు.




వరిపొలంలో ఎలుక బుట్టలను ఏర్పాటు చేస్తున్న రైతులు, (ఇన్‌సెట్‌లో) పొలంలో సంచరిస్తున్న ఎలుక

ఎలుకలతో వరి పంటకు కలిగే నష్టం

- వరిలో విత్తనం వేసినప్పటి నుంచి కోత దశ వరకు ఎలుక నష్టం కలుగజేస్తుంది. కోత అనంతరం కళ్లాలలోను, గోదాముల్లోను కూడా ఎలుకలు నష్టం కలుగజేస్తాయి.
- నారుమడిలో విత్తనాలను తినివేయడం.
- పిలకలు పెట్టే దశలో, పిలకలను నీటి మట్టానికి 5 నుంచి 10 సెంటీమీటర్ల ఎత్తులో 45డిగ్రీల కోణంలో కొరికి వేస్తుంది. ఎలుకలు వరి పిలకలు తినటం కంటే కొరకటానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తాయి.
- చిరుపొట్ట దశలో ఎలుకలు చేసే నష్టం చాలా కీలకమైంది. ఈ దశలో వరి దుబ్బులను గట్లు వెంబడే కాక, పొలం మధ్యలో కొరికివేసి నష్టపరుస్తుంది. దీంతో పొలంలో అక్కడక్కడా ఖాళీలు కనిపిస్తాయి.
- ఎలుక బొరియల్లో ధాన్యపు గింజలను నిల్వ చేయడం మరో ప్రధాన నష్టం ఒక్కొక్క రంధ్రంలో సుమారు 0.5 నుంచి 4.0 వరకు ధాన్యపు గింజలను నిల్వ చేస్తుంది.
- ధాన్యపు గోదాముల్లో 5 నుంచి 10 శాతం ఆహార ధాన్యాలను నష్టపరచడంతో ఆహార ధాన్యాల నాణ్యత తగ్గి కలుషితమవుతాయి.

ఎలుకల ఉనికి గుర్తించడం

- పొలం గట్లపై సజీవ ఎలుక బొరియలుండడం
- బురద మట్టిలో ఎలుకల పాదముద్ర లుండటం
- కొరికి వేయబడిన వరి పిలకలు, దుబ్బులు ఉండటం
- ఎలుకల విసర్జన పదార్థాలు, నూనె వంటి స్రావాలు కనిపించడం మొదలగు వాటినిబట్టి ఎలుకల ఉనికిని గుర్తించవచ్చు.

ఎలుకల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు

సేద్యపద్ధతులు : వేసవిలో లోతుగా దుక్కిదున్నాలి. పొలం గట్లపైన, పొలంలో కలుపు మొక్కలు తీసి శుభ్రపరుచుకోవాలి. గట్లు శుభ్రపడి, ఎలుకలకు ప్రత్యామ్నాయ ఆహారమైన నాము, కలుపు మొక్కలు లభించకుండా ఉంటుంది. సాధ్యమైనంత వరకు గట్ల సంఖ్యను, పరిమాణాన్ని తగ్గించుకోవాలి. ఈ ప్రక్రియతో ఎలుకలు ఆశ్రయం పొందే ప్రాంతం తగ్గి ఎలుకల సాంద్రత తగ్గుతుంది. నారుమడిలో తగినంత నీరు ఉండేటట్టు చేయాలి. దీంతో మొలకెత్తే విత్తనాలు ఎలుకల వల్ల నష్టపోకుండా ఉంటాయి.

భౌతిక, యాంత్రిక పద్ధతులు : సామూహికంగా రైతులందరూ ఎలుక బుట్టలను, బోనులను పొలంలో దమ్ము చేసే సమయంలో, పైరు తొలిదశలో ఎకరానికి 20 నుంచి 30 చొప్పున అమర్చుకోవడం ద్వారా వలస పోయే ఎలుకలను నివారించవచ్చు. పొగ బారించు యంత్రం ఉపయోగించి ఎలుక బొరియల్లో పొగబారించుకుంటే ఎలుకలు ఊపిరాడక చనిపోతాయి. ఈ విధానం అత్యుత్తమమైంది. పర్యావరణానికి హాని కలగదు. రసాయన పద్ధతుల కన్నా ఇది శ్రేయస్కరమైన పద్ధతి.

రసాయన పద్ధతులు : రసాయన మందుల ద్వారా ఎలుకల నివారణ అనే ప్రక్రియ సర్వసాధారణం. వీటిని ఎరమందుగా తయారు చేసుకుని, సామూహికంగా గ్రామం గానీ, జిల్లాను గాని ఒక యూనిట్‌గా తీసుకుని చేపడితే సత్ఫలితాలు రాబట్టవచ్చు.

బ్రోమడయోలోన్- బూడిద వర్ణంలో ఉండే ఈ మందు వినియోగంతో 4-5 రోజుల్లో రక్తహీనతతో ఎలుకలు చనిపోతాయి. సజీవ ఎలుక బొరియలను గుర్తించి బ్రోమడయోలోన్ 15 గ్రాముల విషపు ఎరను(నూకలు 96 పాళ్లు, నూనె 2 పాళ్ళు,) ఒక్కొక్క బొరియలో అమర్చుకోవాలి. 11వ రోజున సజీవ ఎలుక బొరియలుంటే మళ్లీ పైన సూచించిన మోతాదుల్లో విషపు ఎరను అమర్చుకోవాలి.

జింక్ ఫాస్పైడ్ : నలుపు రంగులో ఉండే ఈ మందు అత్యంత విషపూరితం. ఒకే ఒక పర్యాయం, తక్కువ మందుతో ఎలుకలను తక్కువ సమయంలో చంపగలిగిన మందు. ఈ మందు వాడకానికి ముందు విషం లేని ఎరను వాడాల్సి ఉంటుంది. ఎందుకంటే ఈ మందును ఎలుక సందేహిస్తుంది. సజీవ ఎలుక బొరియలను గుర్తించి 20 గ్రాముల మందు కలపని ఎరను అమర్చాలి. మూడవ రోజు తెరవబడిన ఎలుక బొరియల్లో ఒక్కొక్క బొరియకు 10 గ్రాముల జింక్ ఫాస్పైడ్ కలిగి ఉన్న ఎరను (96 పాళ్ల నూకలు, 2 పాళ్ల నూనె, 2పాళ్ల జింక్ ఫాస్పైడ్ మందు) అమర్చుకోవాలి. చనిపోయిన ఎలుకలను ఏరివేసి పూడ్చివేయాలి.

ఎలుకల నివారణ యాజమాన్య పద్ధతులను సాగులో అవలంబించినట్లయితే సమర్థవంతంగా ఎలుకలను నివారించుకోవచ్చు. సామూహికంగా ఎలుకల నివారణ కార్యక్రమం చేపట్టినట్లయితే పలు పంటలలో ఎలుకల నివారణ జరిగి రైతాంగం స్థిరమైన దిగుబడులు పొందవచ్చు. సాగుసమయంలో ఎలుకల నియంత్రణకు రైతాంగతం ప్రత్యేక శ్రద్ధ వహించాలి.



బి.అంజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి

ఔషధాల తయారీలో పొదుపు అవశ్యం

సీఎఫ్‌టీఆర్‌ఐ, మైసూరు ఆచార్యుడు డాక్టర్ కేఎంఎస్ రాఘవరావు



మాట్లాడుతున్న సీఎఫ్‌టీఆర్‌ఐ మైసూరు ఆచార్యుడు డాక్టర్ కేఎంఎస్ రాఘవరావు

చేబ్రోలు : ఔషధాల తయారీలో ఖర్చు తగ్గించడం అనేది ఫార్మా సంస్థలకు పెనుసవాలుగా మారిందని మైసూరులోని సీఎఫ్‌టీఆర్ఐ (సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్) మైసూరు ఆచార్యుడు డాక్టర్ కేఎంఎస్ రాఘవరావు అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఎస్అండ్‌హెచ్ విభాగం ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వ శాస్త్ర సాంకేతిక విభాగం సౌజన్యంతో శుక్రవారం ''అడ్వాన్స్‌డ్ కెమికల్ మెటీరియల్స్ అండ్ ప్రాసెసెస్ ఫర్ టెక్నలాజికల్ అప్లికేషన్స్ ఇన్ లైఫ్ సైన్సెస్, ఫార్మసీ, అండ్ హెల్త్‌కేర్'' అంశంపై జాతీయస్థాయి సెమినార్ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాఘవరావు మాట్లాడుతూ ఔషధాల తయారీకి సంబంధించిన ఖర్చులో కీలక ప్రక్రియలైన సెపరేషన్, సెంట్రిఫ్యుగేషన్, ప్యూరిఫికేషన్‌ల కోసమే మొత్తం ఖర్చులో 80 నుంచి 90 శాతం అవుతోందన్నారు. ఐఐటీ రూర్కీ ఆచార్యుడు డాక్టర్ అనూజ్ శర్మ మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు వారి బ్రాంచిలకు సంబంధించిన సబ్జెక్టుల పైనేకాకుండా ప్రాథమిక సైన్స్ విషయాలపై అవగాహనతో ఉంటే ఎంతో మంచిదని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యుడు డాక్టర్ రామూశ్రీధర్ మాట్లాడుతూ ఔషధాల తయారీకి కావాల్సిన ప్రాథమిక రసాయన పదార్థాలను ఏకంగా 90 శాతం వరకు మనం ఇప్పటికీ చైనా నుంచే దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. ఔషధాల తయారీకి సంబంధించిన ముడి పదార్థాలన్నీ మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేలా పరిస్థితి మారాలన్నారు. కార్యక్రమంలో వీసీ ఎంవైఎస్ ప్రసాద్, ఎస్అండ్‌హెచ్ విభాగ అధిపతి ఎన్.శ్రీనివాసు, సమన్వయకర్త నాగరాజు తదితరులు మాట్లాడారు.ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు లావు రత్తయ్య, శ్రీకృష్ణదేవరాయలు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


వీవీఐటీని సందర్శించిన సింగపూర్ ప్రభుత్వ బృందం



నంబూరు వీవీఐటీని సందర్శించిన సింగపూర్ బృందం

పెదకాకాని: విద్యార్థులను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగినవారిగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా సింగపూర్ ప్రభుత్వ సంస్థ ఐటిఇ ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీఎస్ఎస్‌డీసీ) అధికారులతో కలిసి శుక్రవారం వీవీఐటీని సందర్శించింది. సింగపూర్ ప్రభుత్వ సంస్థ ఐటిఇ ఎడ్యుకేషన్ సర్వీసెస్, ఏషియా గ్రూప్ డైరెక్టర్ లిం బూన్ టియాంగ్‌తో కలిసి కళాశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. వీవీఐటీతో కలిసి పనిచేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పరిశోధనశాలలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరున్న ఐటిఇ ఎడ్యుకేషన్ సర్వీసెస్ 25 దేశాలలో విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తోందని వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కార్యక్రమంలో సింగపూర్‌కు చెందిన లిం బూన్ టియాంగ్ టెమాసెక్ పాలిటెక్నిక్, అమి అమ్రితా దాగా టెమాసెక్ పాలిటెక్నిక్, సాల్లీ చూ, ఏపీఎస్ఎస్‌డీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వరరావు, వీవీఐటీ సెక్రటరీ ఎస్.బదరీప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎం.శ్రీకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

సమష్టి కృషితో ఒక ప్రాణాన్ని కాపాడారు : ప్రత్తిపాటి



మంత్రి ప్రత్తిపాటి నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సాక్షి స్టాఫ్ వీడియో గ్రాఫర్ జి.నరసింహులు

గుంటూరు వెస్ట్: ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా కృషి చేస్తే ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చని ఉమ్మడివరం ఘటన నిరూపించిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇటీవల వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామానికి చెందిన బాలుడు బోరు బావిలో నుంచి క్షేమంగా రావడానికి కృషిచేసిన వారందరినీ శుక్రవారం స్థానిక రెవెన్యూ కల్యాణ మండపంలో సన్మానించారు. శాసనసభాపతి కోడెల శివప్రసాద్ మాట్లాడుతూ దాదాపు 20 శాఖలు కలిసి పనిచేయడంతో బాలుడు సురక్షితంగా బయటకు రాగలిగాడన్నారు. అనంతరం వివిధ శాఖల ఉద్యోగులను, మీడియా ప్రతినిధులను సత్కరించారు. సాక్షి చానల్ తరఫున స్టాఫర్ రవీంద్రనాథ్‌రెడ్డి, స్టాఫ్ వీడియో గ్రాఫర్ జి.నరసింహులును సత్కరించారు. జిల్లా కలెక్టర్ కోన శశిధర్, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యేలు మోదుగుల, జీవీ, రేంజ్ ఐ.జి. గోపాలరావు, అర్బన్,రూరల్ ఎస్పీలు, జెడ్పీ ఛైర్‌పర్సన్ జానీమూన్ తదితరులు పాల్గొన్నారు.

క్రాప్ క్యాలెండర్, ప్లాంటిక్స్ అవగాహన సదస్సు



ప్లాంటిక్స్ యాప్‌ను చూపుతున్న డాక్టర్ గురవారెడ్డి తదితరులు

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించే లాంఫాం వ్యవసాయ పరిశోధనా స్థానంలో శుక్రవారం క్రాప్ క్యాలెండర్, ప్లాంటిక్స్ గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కోఆర్డినేటర్‌గా డాక్టర్ కె.గురవారెడ్డి వ్యవహరించారు. వర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వర్క్‌షాప్‌ను వర్సిటీ విస్తరణ సంచాలకుడు డాక్టర్ కె.రాజారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇక్రిశాట్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్, విస్తరణ సంచాలకుడు డాక్టర్ కె.విజయాభినందన, డాక్టర్ పి.పున్నారావు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఇద్దరు ఎంపిక



ఫిరంగిపురం (మేడికొండూరు) : రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలకు కొర్రపాడులోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్–14 బాలుర విభాగం జిల్లాస్థాయి సెలక్షన్స్ జరిగాయి. 9వ తరగతి విద్యార్థి ఆర్.లక్ష్మీనారాయణ, 7వ తరగతి విద్యార్థి బి.గోపి ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.యశోదదేవి మాట్లాడుతూ ఈ నెల 21న అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా టీమ్ నుంచి తమ విద్యార్థులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన పీఈటీ షేక్ కరీముల్లా, విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

లక్ష్మీపురం (గుంటూరు) : అన్న అమృత హస్తం పథకం పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సునీతా, కమిషనర్ అరుణ్ కుమార్ సూచించారు. శుక్రవారం గుంటూరులోని పొత్తూరివారితోట ఉర్దూ స్కూల్, సుద్దపల్లి డొంకలోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

శ్రావణ శోభ..

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపారు. మహిళలు భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం చేశారు. అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించారు. ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు.

–సాక్షి నెట్‌వర్క్



విజ్ఞాన్ యూనివర్సిటీలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న విద్యార్థినులు



తెనాలి విజయదుర్గ ఆలయంలో లక్షగాజులతో అలంకరణ



మంగళగిరిలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



గుంటూరు అష్టలక్ష్మీ ఆలయంలో కుంకుమార్చన

సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు



ఎంపికైన క్రీడాకారులతో సుఖిత తదితరులు

చిలకలూరిపేట టౌన్ : జిల్లాలోని జొన్నలగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 17న జరిగిన సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో స్థానిక చార్లెస్ క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఎస్.స్నేహ, కె.వర్షిత, జి.లక్ష్మీతేజస్విని, వి.చంద్రిక జిల్లా జట్టుకు ఎంపికైనట్లు విద్యాసంస్థల కరస్పాండెంట్ సి.సుఖిత శుక్రవారం తెలిపారు. సెప్టెంబర్ ఒకటి నుంచి 3 వరకు ప్రకాశం జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆమె అభినం

ఫొటోగ్రాఫర్ అల్లాభక్షుకు పురస్కారం

నరసరావుపేట ఈస్ట్ : పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ షేక్ అల్లాభక్షుకు ఫొటోగ్రఫీలో అంతర్జాతీయ పురస్కారం లభించింది. యునైటెడ్ స్టేట్స్ ఫొటోగ్రఫీ అలయన్స్ ఆమెరికా ఆధ్వర్యంలో వరల్డ్ ఫొటోగ్రఫీ డేను పురస్కరించుకుని నిర్వహించిన పోటీల్లో అల్లాభక్షు రెండు విభాగాల్లో బహుమతులు సాధించాడు. ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన డిజిటల్ కాంటెస్ట్ 2017లో మోనోక్రోమ్ డిజిటల్ విభాగంలో ద్వితీయ బహుమతి, ఫొటోట్రావెల్ డిజిటల్ విభాగంలో తృతీయ బహుమతి పొందాడు. బహుమతులు సాధించిన అల్లాభక్షుకు విజయవాడలో ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో రెండు రోజుల కిందట నిర్వహించిన కార్యక్రమంలో ఫొటోగ్రఫీ లెజండ్ డాక్టర్ ఓ.పి.శర్మ చేతుల మీదగా పురస్కారం అందజేశారు.





అల్లాభక్షుకు పురస్కారం సాధించిన ఫొటో...
ఇన్‌సెట్.. పురస్కారం అందుకుంటున్న అల్లాభక్షు

అభయమేదమ్మా..



వందలాది మంది అధికారులు.. పదుల సంఖ్యలో సీసీ కెమెరాలు.. నిత్యం పర్యవేక్షించే సెక్యూరిటీ నిఘా..
ఇంతమంది ఉన్నా దుర్గగుడి భద్రత ప్రశ్నార్థకంగా మారిందా..? అంటే అవుననే అనిపిస్తుంది. దుర్గగుడి వంటశాల నుంచి ఓ ప్రైవేట్ వివాహానికి వందమందికి సరిపడా భోజనం అక్రమంగా సరఫరా అయ్యింది. ఏ సెక్యూరిటీ అధికారి ఇదేంటని ప్రశ్నించకుండానే కొండ దాటింది. చివరికి సీసీ కెమెరాల్లో ఈ విషయం బయటపడింది. దీని వెనుక కథ ఎలా ఉన్నా.. ప్రస్తుతం భక్తుల భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఓ వంటశాలకే పటిష్ట నిఘా పెట్టలేని అధికారులు భక్తులను ఏం కాపాడతారనే అనుమానాలు కలుగుతున్నాయి.

- దుర్గగుడి అధికారులూ.. భద్రతపై దృష్టిపెట్టండి
- వంటశాలపైనే నిఘా లేదు.. భక్తుల మాటేంటి?
- సెక్యూరిటీ సిబ్బంది ఎంతవరకు పనిచేస్తున్నారు?
- మధ్యాహ్నం ఒంటిగంట తరువాత పరిస్థితి ఏంటి?

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : దుర్గగుడిపై నిఘా నేత్రాలు మసకబారుతున్నాయి. అమ్మ సన్నిధిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు దేవస్థానం భారీగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసినా అక్రమాలు ఏమాత్రం ఆగట్లేదు. ఎస్‌పీఎఫ్ సిబ్బంది, పోలీసులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది 24 గంటలూ విధులు నిర్వహిస్తుంటారు. ఏటా భద్రత ఏర్పాట్లకు దేవస్థాన అధికారులు రూ.కోట్లలో వెచ్చిస్తున్నారు. అయినా అంతా మొక్కుబడి తంతుగానే సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తుల నగలు, నగదు క్యూలైన్‌లో చోరీకి గురవుతున్నా అడ్డుకట్ట వేయలేని పరిస్థితి. తాజాగా అమ్మవారి నివేదనలు తయారుచేసే వంటశాలలో బయట ఓ వివాహ వేడుకకు వంటలు సిద్ధంచేసి పంపిన ఘటన చర్చనీయాంశమైంది. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అనేక వ్యవహారాల్లో దేవస్థాన సిబ్బందితో సెక్యూరిటీ మిలాకత్ కావడం వల్లే ఇలా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

క్యూలైన్‌లో తనిఖీలు నిల్

అమ్మవారి దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ప్రతి భక్తుడినీ మెటల్ డిటెక్టర్ ద్వారానే క్యూలైన్‌లోకి అనుమతిస్తారు. ఆ భక్తుడి వెంట తెచ్చుకునే సామగ్రిని హ్యాండ్ డిటెక్టర్‌తో తనిఖీ చేయాలి. అయితే, కేవలం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ మాత్రమే క్యూలైన్‌లో తనిఖీలు చేస్తారు. ఆ తరువాత సెక్యూరిటీ సిబ్బంది కనిపించరు. ఎక్స్ సర్వీస్‌మెన్ నిర్వహించే ఈ విధులకు తగినంత మంది సిబ్బందిని నియమించడంలో అలయ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. గతంలో అమ్మవారి ఆలయానికి వచ్చేందుకు నాలుగైదు మార్గాలు ఉండగా, ప్రస్తుతం మహామండపం మీదుగానే రాకపోకలు సాగించాల్సి ఉంది. అయినా సరే.. దేవస్థాన అధికారులు తనిఖీల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థంకాని పరిస్థితి.

నిత్యం చోరీలే..
భక్తులు అమ్మవారిని దర్శించుకోకుండానే నిలువు దోపిడీ సమర్పించుకోవాల్సి వస్తోంది. భక్తులు తమ నగదు, నగలను హ్యాండ్‌బ్యాగ్‌లలో భద్రపరుచుకున్నా వాటిని చాకచక్యంగా చోరీకి పాల్పడే ముఠాలు ఆలయ ప్రాంగణంలో తిరుగుతున్నా అటు పోలీసులు గానీ, ఇటు సెక్యూరిటీ సిబ్బంది గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. శుక్రవారం, పండుగ రోజుల్లో పర్సులు, నగదు చోరీలు జరుగుతూనే ఉన్నాయి.

సీసీ కెమెరాలు ఉన్నా.. ఉపయోగం సున్నా..

ఆలయంలో మొత్తం 70 సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిని నిరంతరం పర్యవేక్షించాల్సిన సిబ్బంది అలసత్వంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 20 మంది హోంగార్డులు, మరో 80 మంది ప్రైవేట్ సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్నారు. అయితే, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిలో అనేక మందిని పలు విభాగాల్లో పనుల కోసం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.

జయ జానకి నాయక వైభవంగా వేడుక

హంసలదీవి సాగరతీరం శుక్రవారం సాయంత్రం సినీసంద్రమై ఎగసిపడింది. ఇటీవల విడుదలైన 'జయ జానకి నాయక' చిత్ర విజయోత్సవం ఇక్కడ అంగరంగ వైభవంగా నిర్వహించారు. దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రవీంద్ర రెడ్డి పర్యవేక్షణలో చిత్రం విజయోత్సవ సంబరాలను అభిమానుల కేరింతల మధ్య జరిపారు. హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ పాల్గొని తనదైనశైలిలో డైలాగులు చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నటుడు జగపతిబాబు ఉద్వేగ భరితంగా ప్రసగింస్తూ ప్రేమ కంటే పరువే ముఖ్యమంటూ చెప్పిన డైలాగ్‌కు అభిమానులు చప్పట్ల వర్షం కురిపించారు. ఈ సినిమాలో నటించిన వాణీవిశ్వనాథ్, తరుణ్ అరోరా, నందు, జయప్రకాష్, సుబ్రహ్మణ్యం, భరణి ఈ వేడుకలో పాల్గొన్నారు. తొలుత చిత్ర యూనిట్‌కు అభిమానులు పూలవర్షంతో స్వాగతం పలికారు. శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి.. నటుల పేర్లతో ప్రత్యేకంగా ముద్రించిన జ్ఞాపికలను వారికి అందించారు.

– కోడూరు (అవనిగడ్డ)



అభివాదం చేస్తున్న హీరో బెల్లంకొండ శ్రీను



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం. పక్కన బోయపాటి శ్రీను, బుద్ధప్రసాద్, బెల్లంకొండ శ్రీను



వాణీ విశ్వనాథ్



నటుడు భరణి



స్టైలీ.. సెల్ఫీ..

అభిమానులకు జగపతిబాబు అభివాదం

ఛాయాచిత్రాలే భవితకు శాసనాలు



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం

భవానీపురం (విజయవాడ పశ్చిమ) : ఛాయాచిత్రాలే భావితరాలకు శాసనాలుగా నిలుస్తాయని శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఫొటోగ్రాఫర్లు తాము తీసిన ఛాయాచిత్రాలను అకాడమి సాయంతో భద్రపరిస్తే వారి తరువాత వచ్చేవారికి ఉపయోగపడతాయని చెప్పారు. ఏపీ ఫొటోగ్రఫీ అకాడమికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఏపీ ఫొటోగ్రఫీ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్‌లో తెలుగు ఛాయాచిత్రకారులకు పద్మశ్రీ అవార్డు

శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్

రావాలని ఆకాంక్షించారు. నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఛాయాచిత్రాలు లేకపోతే వెయ్యేళ్లు వెనుకబడి ఉండేవారమన్నారు. ప్రస్తుతం ఫొటోగ్రఫీ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని చెప్పారు. కళాశాలల్లో, యూనివర్శిటీల్లో ఫొటోగ్రఫీ ఓ కోర్సుగా ప్రవేశపెడితే యువత ఉపాధికి దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి సీఈవో విజయభాస్కర్ మాట్లాడుతూ కాలప్రవాహాన్ని కొన్ని క్షణాలపాటు శాశ్వతం చేసేది ఛాయాచిత్రాలేనన్నారు. అకాడమి ప్రధాన కార్యదర్శి తమ్మా శ్రీనివాసరెడ్డి అకాడమీ గురించి వివరించారు.



అవార్డు గ్రహీతలతో బుద్ధప్రసాద్, గోకరాజు గంగరాజు తదితరులు

అవార్డుల ప్రదానం

ఈ సందర్భంగా అకాడమీ కోశాధికారి రావూరి విజ్ఞానశర్మకు 'హానరరీ ఫెలో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమి అవార్డు–2017'ను, పద్మశ్రీ టి.కాశీనాథ్ మెమోరియల్ అవార్డును ఐఐపీసీ ఫౌండర్ డాక్టర్ ఓపీ శర్మకు, దత్తా కోప్‌కార్ మెమోరియల్ అవార్డును ఏపీపీఏ వైస్ ప్రెసిడెంట్ ఎం.రవీంద్రనాథ్‌కు, డాక్టర్ భగవాన్‌దాస్ మెమోరియల్ అవార్డును కె.విశ్వేందర్‌రెడ్డికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాలక్ష్మి గ్రూప్ చైర్మన్ వై.హరిశ్చంద్రప్రసాద్, సీసీవీఏ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, అకాడమీ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం

ఆనంద యోగం





ఉచిత శిక్షణ శిబిరంలో యోగాసాధన

- దశాబ్దాలుగా ఉచిత యోగా శిక్షణ
- ఇప్పటివరకు 20వేల మందికి..
- ప్రత్యేకంగా నిలుస్తున్న నరసరావుపేటలోని శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం

నరసరావుపేట ఈస్ట్ : యోగా.. ఇప్పుడు ప్రపంచదేశాల్లో ఈ మాట మార్మోగిపోతోంది. ఆరోగ్యమంతమైన జీవనానికి ఇది చక్కటి మార్గం. ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న యోగాను దశాబ్దాలుగా ఉచితంగా నేర్పిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని శ్రీపట్టాభిరామస్వామి వారి దేవాలయంలో ఈ యోగాభ్యాసం జరుగుతోంది. ఎనిమిదేళ్ల నుంచి 80 సంవత్సరాల వరకూ అందరూ ఇక్కడ యోగా ఉచితంగా నేర్చుకుంటున్నారు. మంగళగిరి కేంద్రంగా యోగాచార్యులు ఆతుకూరి వెంకటేశ్వర యోగ గురూజీ ఆధ్వర్యంలో 1944లో ఇది ఏర్పాటైంది. నరసరావుపేటలో ఇప్పటివరకు 136 శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఒక్కో శిక్షణా శిబిరం 28 రోజుల పాటు జరుగుతుంది. ఈ శిబిరంలో 42 రకాల ఆసనాలు, ప్రాణాయామం, యోగ ముద్రలు, ఆరోగ్య సూత్రాలు, ఆధ్యాత్మిక ఉపదేశాలు ఇస్తారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి ఇక్కడ నేర్పించే యోగా ద్వారా ఉపశమనం కూడా లభించింది.

ఇక్కడ నేర్పించేవి..

ఉచిత యోగా శిక్షణలో యోగసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయి. శరీరం సమస్థితిలో ఉంటూ మనసు చెప్పిన అంశాన్ని తూచా తప్పకుండా పాటించేలా వివిధ రకాల ఆసనాలు నేర్పుతారు. ఈ ఆసనాల ద్వారా శారీరక రుగ్మతలను రూపుమాపే అవకాశం ఉంది. కంటిచూపు, థైరాయిడ్ లోపం, షుగర్ వ్యాధి, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి తదితర దీర్ఘకాలిక రోగాలను సైతం యోగసనాల ద్వారా నయం చేసుకోవచ్చు. ఒత్తిడిని తట్టుకునే శక్తితో పాటు దాదాపు 60 రకాల వ్యాధుల నుంచి విముక్తి పొందే అవకాశం ఉంది. ఇప్పటివరకు దాదాపు 20వేల మందికిపైగా ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందారు.

ప్రతి సమస్యకు యోగాతో పరిష్కారం

మంగళగిరి యోగ కేంద్రంలో ఆవాస యోగ శిక్షణ తీసుకుని పట్టణంలోని కేంద్రాన్ని నిర్వహిస్తున్న కూనిశెట్టి వెంకటజనార్ధన గురూజీ ఎందరికో మార్గదర్శకంగా నిలిచారు. ఇక్కడి 14వ బ్యాచ్ సమయంలో తన భార్యను శిబిరంలో చేర్పించేందుకు వచ్చిన గురూజీ యోగా పట్ల ఆసక్తితో శిక్షణ తీసుకుని, 26వ బ్యాచ్ నాటికి తానే యోగా గురువై.. 110కి పైగా ఉచిత శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఉత్తమమైన జీవనానికి యోగ సాధన అత్యుత్తమ మార్గమని ఆయన చెబుతారు. శిబిరానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమస్యను తన దృష్టికి తీసుకు వస్తారని, శిబిరం ముగిసే నాటికి దాని నుంచి విముక్తి పొందుతారని ఆయన పేర్కొన్నారు. – కూనిశెట్టి వెంకటజనార్ధన్ గురూజీ